# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 125 | హైదరాబాద్ | మంగళవారం 04-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

చేవెళ్ల ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..
మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన



11లో

## చేవెళ్ల..
# ఘోర ప్రమాదం..

### మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం

- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఈ దుర్ఘటనలో 19 మంది దుర్మరణం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం
- ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో
# రాజకీయం తగదు

- టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి
- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేక పోయారని విమర్శ



11లో

## నేటి భారతం

- సాంకేతికత మనిషి చేతిలో ఆయుధం.. మారణాయుధం కారాదు..
- దానిని ఎలా వాడతాడో అతనిపైనే ఆధారపడి ఉంటుంది.
- టెక్నాలజీ మనకు సౌకర్యం ఇస్తుంది.. కానీ జ్ఞానం మాత్రం మన ఆలోచనలతో వస్తుంది.
- మనిషి సాంకేతికతను సృష్టించాడు... ఇప్పుడు సాంకేతికత మనిషిని మార్చుతోంది.
- సాంకేతికత ఎదగడం మనిషి పురోగతి గుర్తు.. దాన్ని సద్వినియోగం చేయడం మనిషి జ్ఞానానికి గుర్తు.
- యంత్రాలు పని చేయగలవు... కానీ భావోద్వేగాలు మాత్రం మనిషి ప్రత్యేకత.
- సాంకేతికత మన జీవితాన్ని సులభం చేస్తుంది.. కానీ మనిషి మనసును కాదు.
- ప్రతి కొత్త టెక్నాలజీ ఒక కొత్త అవకాశానికి ద్వారం. అంతే.. అంతకంటే ఎక్కువ దూరం పోకూడదు..

– బోయినపల్లి రమణా రావు,
సీనియర్ జర్నలిస్ట్..

## రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి
# కేంద్రంపై విమర్శలు..

### కాల్పుల విరమణ పొడిగించిన మావోలు



11లో

## బుధవారం ప్రధాని ని కలవనున్న
# టీమిండియా అమ్మాయిలు!



11లో

- మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన టీమిండియా
- విజేత జట్టుతో ప్రధాని మోదీ బుధవారం భేటీ
- క్రీడాకారులకు బీసీసీఐ రూ. 51 కోట్ల భారీ నజరానా ప్రకటన
- ఫైనల్లో సత్తా చాటిన షఫాలీ వర్మ, దీప్తి శర్మ
- ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం
- నవీ ముంబై నుంచి ఢిల్లీకి బయల్దేరనున్న జట్టు సభ్యులు



11లో

## కేసీఆర్ తనయుడు, కవిత
# మధ్య పోరు..

- వారసత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి ముప్పు అన్న శశిథరూర్
- తెలంగాణలో కేసీఆర్ తనయుడు, కవిత మధ్య వారసత్వ పోరు కొనసాగుతోందన్న థరూర్
- వారసత్వ నాయకత్వంతో పాలనా నాణ్యత దెబ్బతింటుందని వ్యాఖ్య

## వ్యక్తిగత పర్యటనలోనూ
# సీఎం పెట్టుబడుల వేట

- లండన్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక దిగ్గజాలతో వరుసగా కీలక సమావేశాలు
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- రోల్స్ రాయిస్, ఆక్టోపస్ ఎనర్జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఫలవంతమైన చర్చలు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని వివరించి పెట్టుబడులకు పిలుపు



11లో

## కాటువేస్తున్న
# కృత్రిమ మేధ..!



- ఏ.ఐ. టెక్నాలజీ అన్నది వరమా..? శాపమా..?
- మనం ఊహించని రీతిలో విస్తరిస్తోంది..
- ఏది కావాలన్నా క్షణాల్లో సమకూరుస్తోంది..
- పని భారం తగ్గుతోంది.. కానీ నిరుద్యోగం పెరుగుతోంది..
- ప్రైవేట్, కార్పొరేట్ ఉద్యోగుల్లో నానాటికీ పెరుగుతున్న ఆందోళన..
- కృత్రిమ మేధతో ప్రయోజనాలున్నాయి.. నష్టాలు ఉన్నాయి..
- ఈ టెక్నాలజీ దుర్మార్గుల చేతిలో పడి దుర్వినియోగం అవుతోంది..
- యువత ఈ టెక్నాలజీకి బానిసలైపోతున్నారు..
- స్వయం ప్రకాశితమైన తమ మేధస్సును కోల్పోతున్నారు..
- చిన్న విషయానికి ఆలోచించడం మానేస్తున్నారు..
- అన్ని విషయాల్లోనూ టెక్నాలజీని నమ్ముకోవడం ప్రమాదం..
- ఒక్కో సారి మన గమ్యాన్ని, స్థితి గతులను మార్చివేస్తోంది..
- పూర్తిగా సాంకేతికథమీద నడిచే ఈ ఏ.ఐ. మన అధీనంలో ఉండకపోవచ్చు..
- ఎంత కావాలో అంత వాడితే మంచిదని మేధావులు సూచిస్తున్నారు..
- ఏ.ఐ. లాంటి టెక్నాలజీతో కలిసి నడుచుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి..
- సాంకేతికత వినియోగంపై ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

12లో

భారత శక్తి

# ఆలోచనా విధానం మారితే చాలు

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో 9 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకర విషయం. క్యూలైన్లలో తోపులాట జరగటం, అదే సమయంలో రెయిలింగ్ విరిగిపోవటం వల్ల ఈ విషాదం జరిగినట్టు సమాచారం. ఘటనాస్థలం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అత్యంత భయానకంగా, విషాదకరంగా ఉన్నాయి.మహాకుంభ మేళా తొక్కిసలాట, దిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట తిరుపతి క్యూ లైన్లలో తొక్కిసలాట, ఆర్సీబీ పరేడ్?లో తొక్కిసలాట నుంచి నేటి శ్రీకాకుళంలో జరిగిన ప్రమాదం వరకు.. ఈ ఏడాది అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా సెలవు దినాల్లో, పండుగ వేళల్లో ఆలయాలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయంగా ఉంటోంది.భారీ సమూహం కదలికలు అదుపుతప్పి.. కిందపడిపోయి, ఉక్కిరిబిక్కిరి అవ్వడం వీటి వల్ల ప్రజల్లో భయం పెరుగుతుంది. చిన్న స్థలంలో ఎక్కువ మంది కదిలేందుకు ప్రయత్నిస్తారు. రద్దీ పెరిగిపోతుంది. గందరగోళం తారస్థాయికి చేరుతుంది.పలు అధ్యయనాల ప్రకారం మన దేశంలో 79శాతం తొక్కిసలాటలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరుగుతుంటాయి! రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నిర్మించిన కట్టడాలు కూలిపోవడం, బ్యారికెడ్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఎంట్రీ-ఎగ్జిట్? చాలా ఇరుకుగా ఉండటం అనుకున్న దాని కన్నా ఎక్కువ మంది వచ్చినప్పుడు లేదా ఎక్కువ మంది రారు అనుకుని తక్కువ మందికి ఏర్పాట్లు చేసినప్పుడు, మేనేజ్? చేసేందుకు తగిన సిబ్బంది లేనప్పుడు, ఎగ్జిట్? పాయింట్లు ఎక్కువగా లేనప్పుడు. ఎవరైనా తప్పుడు వదంతులు వ్యాపించినప్పుడు. షార్ట్? సర్క్యూట్?, లైటింగ్? సరిగ్గా లేనప్పుడు, మంటలను అదుపుచేసేందుకు సరైన సెటప్? లేనప్పుడు గందరగోళం మొదలవుతుంది. వ్యవస్థలు సరిగ్గా ప్లాన్? చేయనప్పుడు, ప్రతిస్పందన ఆలస్యమైనప్పుడు, రియల్? టైమ్? మానిటరింగ్? లేనప్పుడు.పెద్ద సంఖ్యలో జనం గుమికూడినప్పుడు నియంత్రణను కోల్పోవడం, కొన్ని లోపాలు తొక్కిసలాటకు దారితీస్తున్నాయి. మతపరమైన సెంటిమెంట్లు, క్రమశిక్షణ లేకపోవడం, ఒక్కసారిగా జనం పోటెత్తడం వల్ల జన నియంత్రణ కష్టమవుతుంది.శిక్షణ పొందిన సిబ్బంది కొరత, సమన్వయం లేకపోవడం, సెక్టార్ల వారీగా సరిగ్గా మోహరించకపోవడం వంటివి అత్యవసర ప్రతిస్పందన ప్రయత్నాలను అడ్డుకుంటాయి. ఇరుకైన దారులు, బలహీనమైన వంతెనలు, అక్రమ ఆక్రమణలు వంటి అడ్డంకులను సృష్టించి, జనం ఒక్కసారిగా పోటెత్తడానికి దారితీస్తాయి. రియల్ టైమ్ క్రౌడ్ అనలిటిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత జన నియంత్రణ వ్యవస్థలు లేకపోవడం వల్ల సంక్షోభ ప్రతిస్పందన ఆలస్యం అవుతుంది చాలా మంది భక్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీని కారణంగా పర్యవేక్షణ లేని జన ప్రవాహం పెరిగి, సామర్థ్యం మించిపోయే సమస్యలు వస్తున్నాయి.తొక్కిసలాట వంటి ఘటనలను నివారించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్?డీఎంఏ) పలు మార్గదర్శకాలను తెలియజేసింది.జన అంచనా, నిర్వహణ: అధికారులు ఆశించిన జన సమూహం పరిమాణాన్ని అంచనా వేయాలి, ప్రవేశ ద్వారాలను నియంత్రించాలి, పాదచారుల రద్దీని క్రమబద్ధీకరించాలి.మౌలిక సదుపాయాలు, భద్రత: పటిష్టమైన బ్యారికేడ్లు, అత్యవసర ఎగ్జిట్? మార్గాలు, తగినంత వెంటిలేషన్ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.భద్రత, నిఘా: జన సమూహ కదలికలను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని మోహరించాలి.అత్యవసర సంసిద్ధత: తక్షణ ప్రతిస్పందన కోసం వైద్య బృందాలు, అంబులెన్స్లు, అగ్నిమాపక యూనిట్లను వ్యూహాత్మకంగా నియమించాలి. భయభ్రాంతులకు లోనవకుండా ఉండేందుకు సైన్బోర్డులు, హెల్ప్లైన్ నంబర్లు, రియల్ టైమ్ డిజిటల్ అప్డేట్ల ద్వారా హాజరైన వారికి అవగాహన కల్పించాలి.తొక్కిసలాటలను నివారించడానికి వ్యవస్థాపరమైన మార్పులు, సాంకేతికతను జోడించడం చాలా కీలకం. ఇప్పుడు అత్యవసరం.కఠినమైన ముందస్తు నమోదు: ప్రవేశ పరిమితులను నియంత్రించడానికి తప్పనిసరి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ను అమలు చేయాలి.అధునాతన ఏఐ పర్యవేక్షణ: రియల్ టైమ్ క్రౌడ్ విశ్లేషణ కోసం, రద్దీని అంచనా వేయడానికి, జన సంచయాన్ని నివారించడానికి ఏఐ, డ్రోన్లను ఉపయోగించాలి. జన మనస్తత్వం, అత్యవసర ప్రతిస్పందనలలో నైపుణ్యం ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని, వాలంటీర్లను మోహరించాలి.సెక్టార్ల వారీగా జన నిర్వహణ, వన్-వే కదలిక మార్గాలు, ప్రత్యేక అత్యవసర లేన్లను అమలు చేయాలి. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి తరచుగా తొక్కిసలాట ప్రతిస్పందన డ్రిల్స్ను నిర్వహించాలి.నివారణ అనేది చికిత్స కంటే ఉత్తమం!" భవిష్యత్తులో తొక్కిసలాటలు జరగకుండా నిరోధించడానికి చురుకైన జన నిర్వహణ, సాంకేతికత జోడింపు, కఠినమైన నిబంధనలు కీలకం. సమర్థవంతమైన విధానాల అమలు, వివిధ ఏజెన్సీల సమన్వయం ప్రాణాలను కాపాడుతుంది, ప్రజల సమావేశాలను సురక్షితంగా నిర్వహిస్తుంది.

# 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎంపీ, ఎమ్మెల్యే



విజయవాడ, నవంబర్ 3,

టీడీపీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య వివాదం చెలరేగింది బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. సై అంటే సై అంటూ కయ్యానికి కాలు దువ్వారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ చిన్ని డబ్బులు తీసుకున్నారంటూ ఎమ్మెల్యే కొలికపూడి చేసిన తీవ్ర ఆరోపణలు కలకలం రేపాయి.వీరిద్దరి తీరు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో వీరి వివాదం పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. వారిద్దరికి క్రమశిక్షణ కమిటీ నుంచి పిలుపొచ్చింది. ఈ నెల 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ కేశినేని చిన్నిలకు ఆదేశాలు అందాయి. 4వ తేదీన ఉదయం 11 గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకావాలని ఎమ్మెల్యే కొలికపూడికి, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎంపీ కేశినేని చిన్నికి సమాచారం పంపింది టీడీపీ కేంద్ర కార్యాలయం. అంతేకాదు.. అనుచరులతో కాకుండా సింగిల్ గానే రావాలని సమాచారం పంపింది.గత ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించేందుకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని రూ.5కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి సంచలన ఆరోపణలు చేశారు. వాటి బ్యాంకు స్టేట్మెంట్లు ఇవే అంటూ తన వాట్సప్ స్టేటస్లో పెట్టడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు మరికొన్ని వివాదాస్పద పోస్టులు సైతం తన స్టేటస్లో పెట్టారాయన.తన మీద కొలికపూడి చేసిన ఆరోపణలపై అంతే ఘాటుగా స్పందించారు ఎంపీ చిన్ని. తాను వైసీపీ నేతలతో అంటకాగే నాయకుడిని కానన్నారు. నిఖార్సైన టీడీపీ నాయకుడినని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్లను విమర్శించే వాళ్లను తాను శత్రువుల్లానే చూస్తానన్నారు. 12 నెలల వరకు నన్ను దేవుడు అన్నాడు, ఇప్పుడు దెయ్యం అని ఎందుకంటున్నాడో కొలికపూడినే సమాధానం చెప్పాలన్నారు.కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మదన పడుతోంది. పార్టీలో కీలక నేతలు, పైగా పదవుల్లో ఉన్న వారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం.. వీధికెక్కడంపై సీరియస్గా ఉంది హైకమాండ్. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా గీత దాటితే అసలు సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి హెడెక్గా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మధన పడుతోంది. పార్టీలో కీలక నేతలు పదవుల్లో ఉన్నవారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు చేసుకోవడంపై సీరియస్గా ఉంది హైకమాండ్. లేటెస్ట్గా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా కట్టు తప్పితే అసలు సహించేది లేదని హెచ్చరించారు. పార్టీనే సుప్రీం అని..ఎవరూ కూడా పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు..అప్పటికి మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని బాబు సీరియస్ వార్నింగే ఇచ్చేశారు. అయితే ఇప్పటికే అటు కొలికపూడి..ఇటు కేశినేని చిన్ని సైలెంట్ అయిపోయారు. టీడీపీ అధిష్టానం కోరుకున్నది కూడా ఇదే. ఇంటర్నల్గా ఎన్ని సమస్యలు ఉన్నా రచ్చకెక్కొద్దనే చెప్పుకుంటూ వస్తోంది పార్టీ హైకమాండ్. ఒకరి కామెంట్స్కు మరొకరు రియాక్ట్ అవడం అంతా అయిపోయింది. ఆ తర్వాత పార్టీ పెద్దలు సీరియస్గా ఉన్నారన్న వార్తలతో ఆ ఇద్దరు నేతల కామ్ అయిపోయారు.అయినా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వం ఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. ఇద్దరి అభిప్రాయలను తనకు ఒక లేఖ రూపంలో ఇవ్వాలన్న బాబు..లండన్ టూర్ నుంచి వచ్చిన తర్వాత ఆ ఇద్దరిని పిలిచి మాట్లాడుతానని



చెప్పారట. వాళ్లిద్దరి పిలిచి మాట్లాడటం కంటే ముందే..ఇండైరెక్ట్ వార్నింగ్స్తోనే లైన్లోనే పెట్టే ప్రయత్నం చేస్తున్నారట చంద్రబాబు.అయినా తీరు మారకపోతే పిలిచి మాట్లాడి..స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని భావిస్తున్నారట. అందుకే తిరువూరు పంచాయితీని స్మూత్గా డీల్ చేస్తున్నారని అంటున్నారు. ఉన్నఫళంగా ఏ నేత మీద ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా ..చెప్పాల్సింది చెప్పి..తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. సేమ్టైమ్ పార్టీలో వరుస పరిణామాలు, నేతల టంగ్ స్లిప్పై కూడా అలర్ట్ అయిన చంద్రబాబు..ఇక నుంచి వారంలో ఒక రోజు పార్టీ కోసం కేటాయించేందుకు రెడీ అవుతున్నారట.ఇదే విషయాన్ని లీడర్లకు చెప్పినట్లు తెలుస్తోంది. వీక్లీ వన్స్ డే మొత్తం పార్టీ కోసమే సమయం ఇస్తామని పార్టీని మరింత పటిష్టం చేయడానికి కోఆర్డినేట్ ఇంపార్టెంట్ అని చెప్పినట్లు తెలుస్తోంది. తాను ప్రతీ వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటానని చెప్పారట బాబు. లోకేశ్ కూడా పార్టీ కోసం వారంలో ఒక రోజు టైమ్ ఇస్తారని కూడా చంద్రబాబు అన్నట్లు చెబుతున్నారుపార్టీనే సుప్రీం అని.. ఎవరూ పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు.. అప్పటికీ మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని సీరియస్ వార్నింగే ఇచ్చేశారు.

# పోయిన చుట్టే వెతుక్కొనే పనిలో వైసీపీ

కడప, నవంబర్ 3,

సొంత జిల్లాలో పట్టు కోల్పోయిన సీట్లపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు వైసీపీ అధినేత జగన్. కడప జిల్లాలో ఓడిన సీట్లలో మార్పులు స్టార్ట్ చేశారు. రాబోయే ఎన్నికలకు ఇప్పటినుంచే రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా మైదుకూరులో జగన్ కొత్త తరహా వ్యూహం రచిస్తున్నారట. ఆ స్థానంలో తిరిగి గెలిచేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్న అధినేత గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. అయితే మైదుకూరు నియోజకవర్గం కడప జిల్లా రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్.మైదుకూరు మొదటి నుంచి కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీకి బాగా పట్టున్న ప్రాంతం. ఇక్కడ మొన్నటి ఎన్నికల్లో మినహా..గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి కాకుండా బీసీలో యాదవ సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్కు పట్టం కట్టారు మైదుకూరు ప్రజలు.మైదుకూరు నుంచి సుధాకర్ యాదవ్ మొదటి సారి ఎమ్మెల్యేగా గెలవడంతో అదే స్థాయి వ్యక్తిని..అదే సామాజిక వర్గం నేతను పోటీలోకి దింపాలన్న ఆలోచనలో జగన్ ఉన్నట్టు తెలుస్తోంది. కడప పార్లమెంట్లో ఏడు స్థానాల్లో వైసీపీ నుంచి ఒక్క స్థానంలో కూడా బీసీని నిలబెట్టలేదు. కడప మైనార్టీలకు అడ్డా కావడంతో అక్కడ మైనార్టీలకు ప్రయారిటీ ఇస్తూ వస్తున్నారు జగన్.ఇక మిగిలిన అన్ని స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికే టికెట్లు కేటాయించారు. మైదుకూరు నుంచి కూటమి తరుపున బీసీ ఎమ్మెల్యే గెలవడంతో ఆ స్థానంలో వైసీపీ నుంచి బీసీకే అవకాశం ఇచ్చే ఆలోచన చేస్తున్నారట జగన్. దీంతో జిల్లాలో బీసీలకు అవకాశం కల్పించినట్లు అవడంతో పాటు..మైదుకూరులో టీడీపీని దెబ్బకొట్టొచ్చనే ప్లాన్లో ఉన్నారట వైసీపీ అధినేత.మైదుకూరు నుంచి బీసీని బరిలోకి దింపే క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా మైదుకూరు పరిధిలోనే ఉండటం..గత ప్రభుత్వ హయాంలో జిల్లా ప్రజలకు సుపరిచితుడు కావడం




ఆయనకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారట. జగన్కు అత్యంత సన్నిహితుడు కావడంతో పాటు జగన్ కోటరీలో కీలక నాయకుడిగా రమేష్ యాదవ్కు పేరుంది. ఈ క్రమంలోనే మైదుకూరుపై రమేష్ యాదవ్ కాన్సన్ట్రేషన్ పెరిగిందని అంటున్నారు.ఇప్పటినుంచే గ్రౌండ్ ప్రిపరేషన్ స్టార్ట్ చేశారని సొంత పార్టీ నేతల్లో టాక్ నడుస్తోంది. మరోవైపు ప్రొద్దుటూరు రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డితో రమేష్ యాదవ్కు పొసగడం లేదట. ఇప్పటికే పలుమార్లు జగన్ ప్రభుత్వ హాయాంలో ఇద్దరి నేతల పంచాయితీ హైకమాండ్ దృష్టికి చేరింది. రాచమల్లు, రమేష్ యాదవ్ మధ్య ఆ గ్యాప్ ఇంకా సెట్ కానట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో మైదుకూరుపై దృష్టి పెట్టిన జగన్..పుట్టా సుధాకర్ యాదవ్కు పోటీగా రమేష్ యాదవ్ను బరిలోకి దింపితే సరైన పోటీ ఉంటుందని భావిస్తున్నారట. ఇలా ప్రొద్దుటూరులో అంతర్గత పోరుకు చెక్ పెట్టడంతో పాటు మైదుకూరులో బీసీ వర్సెస్ బీసీగా రాజకీయం చేయొచ్చన్నది జగన్ ప్లాన్ అంటున్నారు. రమేష్ యాదవ్కు కడప ఎంపీ అవినాష్ ఆశీసులు కూడా ఉండడంతో ఈ టర్మ్ మైదుకూరు టికెట్ ఆయనకే దక్కబోతోందన్న ప్రచారం ఊపందుకుంది. మైదుకూరు బరిలో రమేష్ యాదవ్ను దింపితే రఘురామిరెడ్డిని ఎలా సంతృప్తి పరుస్తారనేది వేచి చూడాలి.

# అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

విజయవాడ, నవంబర్ 3,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కానసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మొహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైన విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

# బైయర్స్ మార్కెట్ విజయవాడ రియల్ ఎస్టేట్

విజయవాడ, నవంబర్ 3,

కృష్ణా నది ఒడ్డున ప్రశాంతంగా ఉండే విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యరాజధాని. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ సెక్టార్ 2025లో విశాఖపట్నం, గుంటూరు తర్వాత మూడో స్థానంలో నిలుస్తోంది విజయవాడ. రెంటల్ మార్కెట్లో హై డిమాండ్ చూపిస్తోంది. ఇళ్లు,స్థలాల ధరలు హైదరాబాద్తో పోలిస్తే 30-40% తక్కువ ఉంటాయి. కానీ రెంటల్స్ ఇతర నగరాలతో సమానం.పెనమలూరు వైపు 3 సంవత్సరాల్లో 65శాతం పెరుగుదల కనిపించింది. నివాసాలకు ఈ ప్రాంతం చాలా ఉత్తమంగా ఉంటుంది. కంకిపాడులో 30.8 శాతం పెరుగుదల కనిపించింది. ఇది కమర్షియల్ పెట్టుబడులకు అనుకూలం. బెంజ్ సర్కిల్, గన్నవరం, మంగళగిరి ప్రైమ్ లొకేషన్లుగా మారాయి. అపార్ట్మెంట్లు, కమర్షియల్ ప్రాపర్టీలకు కేంద్రంగా ఉన్నాయి. ఉండవల్లి, తాడేపల్లిలో విల్లాలకు డిమాండ్ పెరిగింది.ప్రస్తుతం అపార్టుమెంట్లలో ఎస్ఎఫ్టీకి రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకూ అమ్ముతున్నారు. ప్రదేశాన్ని బట్టి. పెరుగుతోంది. గన్నరవం వైపు అయితే ఏడు వేల వరకూ చెబుతున్నారు. విల్లాల్లో రూ.ఎనిమిది వేల వరకూ ఎస్ఎఫ్టీ పలుకుతున్నాయి. ఏడాది పదిహేను శాతం వరకూ ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కంకిపాడులో కమర్షియల్ కాబట్టి ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఎస్ఎఫ్టీ ఏడు వేల వరకూ చెబుతున్నారు.2025లో విజయవాడ రియల్ ఎస్టేట్ 'బైయర్స్ మార్కెట్'గా మారి, హై ఖీూఎ (10-15%) అందిస్తోంది.

# ఏపీలో క్రికెట్ ఫీవర్

విశాఖపట్టణం, నవంబర్ 3,

క్రికెట్ నుంచి వాలిబాల్ దాకా అన్ని క్రీడల్లో ఏపీ నుంచి క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం




వహిస్తున్నారు. ఏపీ రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచ వేదికల ముందు రెపరెపలాడిస్తున్నారు. అయితే ఇంతటి ఖ్యాతి ఉన్నప్పటికీ ఏపీ రాష్ట్రానికి ఒక క్రీడా పాలసీ అనేది లేకుండా పోయింది. ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర అనే ప్రోగ్రాంలో ఎంతటి అక్రమాలు చోటు చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏపీలో అద్భుతమైన ప్లేయర్లున్న నేపథ్యంలో.. వారికి మెరుగైన అవకాశాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యంగా వర్ధమాన మహిళా ప్లేయర్లను వెలుగులోకి తీసుకురావడానికి అనేక రకాల ప్రయత్నాలు మొదలుపెట్టిందిఇటీవల కాలంలో ఏపీ స్పోర్ట్స్ పాలసీ ఎలా ఉండాలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా మిథాలీ రాజ్ వంటి అగ్రశ్రేణి క్రికెటర్ తో భేటీ అయ్యారు . వారి మదిలో ఉన్న అంశాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఆడవాళ్లకు ఎలాంటి అవకాశాలు కల్పించాలో వారి దగ్గర నుంచి తెలుసుకున్నారు. దాని ఆధారంగానే క్రీడ పాలసీ రూపొందిస్తామని నారా లోకేష్ వెల్లడించారు. దీనిని బట్టి నారా లోకేష్ ఏపీలో క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఎంతలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఇటీవల వన్డే వరల్డ్ కప్ లో భాగంగా ఆస్ట్రేలియా, భారత మహిళా జట్లు విశాఖపట్నం వేదికగా పోటీపడ్డాయి. ఆ మ్యాచ్ ను వీక్షించిన నారా లోకేష్.. మైదానాలలో కల్పించాల్సిన సదుపాయాల గురించి దిగ్గజ క్రీడాకారులతో కలిసి చర్చించారు. వాస్తవానికి ఏపీ చరిత్రలో ఒక మంత్రి ఇలా క్రికెట్ మ్యాచ్ చూడడం ఒక విశేషం అయితే.. ప్లేయర్లతో నేరుగా మాట్లాడడం మరొక విశేషం.అయితే క్రీడా పాలసీ రూపొందించే విషయంలో ఏపీ ప్రభుత్వం అక్కడితోనే ఆగిపోలేదు. క్రీడాకారులకు కావలసిన సదుపాయాలు.. కల్పించాల్సిన సౌకర్యాల గురించి చర్చిస్తూనే ఉంది. తాజాగా మహిళల వన్డే వరల్డ్ కప్ కొనసాగుతున్న నేపథ్యంలో.. టీమిండియా మహిళల జట్టు ఫైనల్ వెళ్లి దక్షిణాఫ్రికా తో తలపడుతున్న క్రమంలో.. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు వినూత్నంగా ఆలోచించారు. ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. జన సమర్థమైన ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఆసక్తిగా మ్యాచ్ చూస్తున్నారు. దీనివల్ల ఆడవాళ్లు క్రీడారంగంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.క్రికెట్ ను ఒక వ్యాపకంగా మార్చుకునే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన బిగ్ స్క్రీన్ ల వద్ద ప్రజల కేరింతలు కొడుతున్నారు. ఏక స్వరంతో టీమ్ ఇండియాకు సపోర్ట్ చేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వర్ధమాన యువతుల ఆలోచన విధానం మారుతుందని.. రొటీన్ చదువులే కాకుండా క్రీడల వైపు వారు వెళ్తారని ప్రజాప్రతినిధులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు చేసిన ఈ ప్రయత్నాన్ని ఏపీ ప్రజలు మెచ్చుకుంటున్నారు. గతంలో ఏ ప్రజా ప్రతినిధి కూడా ఇలా చేయలేదని వారు చెబుతున్నారు.

# ఫీల్డ్ విజిట్లు... సమీక్షలు

ఏలూరు, నవంబర్ 3,



ప్రతిపక్షంలో ఉంటేనే విమర్శిస్తారు. ఫీల్డ్ విజిట్‌లు అంటూ హడావుడి చేస్తారు. అధికారంలోకి వచ్చేసరికి ఇవేమి ఉండవా? జనం బాధలు పవన్‌కు పట్టవా? అంటూ వైసీపీ పలుసార్లు పవన్‌ను అటాక్ చేసి తీరు ఇది. కానీ మొంథా తుపాన్ సందర్భంగా సేనాని ఫీల్డ్ విజిట్లు చేశారు. రైతులను పరామర్శించారు. అలాగే ఆలయాల సందర్శన చేసి వార్తల్లో నిలిచారు. పవన్ కల్యాణ్..ఏపీ డిప్యూటీ సీఎం. అంటే సీఎం తర్వాత అంతటి పోస్ట్‌గా చెబుతుంటారు. పైగా కూటమిలో కీరోల్. అందుకు తగ్గట్లుగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రయారిటీ ఇస్తున్నారు. పవన్ కూడా తన శాఖల వ్యవహారాలను చూసుకుంటూనే..పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఫీల్డ్ విజిట్లు చేసి జనం దృష్టిని ఆకర్షించారు.ఓవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు పవన్ గ్రౌండ్ లెవల్‌లో పర్యటించి జరిగిన నష్టంపై ఆరా తీశారు. అయితే పవన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనం సమస్యలు అంటూ గళమెత్తి..అపోజిషన్‌లోకి వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారని పలుసార్లు వైసీపీ విమర్శిస్తూ ఉంటోంది. అయితే తనదెప్పుడూ జనం బాటే అని ప్రూవ్ చేస్తున్నారు పవన్. కూటమి ప్రభుత్వంలోని లోటుపాట్లపై కూడా అప్పుడప్పుడు తన వాయిస్ వినిపిస్తున్నారు.పవన్ వెండి తెరమీద పవర్ స్టార్. తమ అభిమాన నటుడిని నేరుగా చూడాలని..ఆయన మాట వినాలని కోరుకునే ఫ్యాన్స్ కోకొల్లలు. ఈ క్రమంలోనే పవన్ క్షేత్రస్థాయి పర్యటనలు పెట్టుకోవడానికి ఇష్టపడరు. ఫీల్డ్‌కు వెళ్తే జనం గుమిగూడటం..అధికారుల హడావుడి..అంతా సినిమా స్టార్ వచ్చినట్లుగానే హంగామా ఉంటుందని గతంలో పలు గ్రౌండ్ లెవల్ విజిట్లను క్యాన్సిల్ చేసుకున్నారు.తాను జిల్లాల పర్యటనకు వెళ్తే..సెల్ఫీలు, ఫ్యాన్స్ స్లోగన్స్‌తో ఇష్యూ సైడ్ ట్రాక్ పడుతుందని..అధికారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీసేవారు. దీంతో అటు వైసీపీకి టార్గెట్ అయిపోయారు పవన్. జనసేనాని అని చెప్పుకునే పవన్‌కు కూటమి ప్రభుత్వంలో సమస్యలు కనిపించడం లేదా అంటూ ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శలు చేస్తున్నారు. దీంతో అటు ఫ్యాన్స్ హంగామాకు..ఇటు వైసీపీ విమర్శలకు చెక్ పెడుతూ..గ్రౌండ్ లెవల్‌లో పర్యటించారు పవన్.రాజకీయ తెరపై జనసేనానిగా పవన్ పవర్ ఫుల్ లీడర్. ఉప ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు మోస్తూనే ఆయన జనాలతో మమేకం అవుతున్నారు. ఇలా ఆయన సినీ జీవితం ప్రజా జీవితం రెండింటినీ జాగ్రత్తగా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తుంటారు. మొంథా తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు పర్యటన పెట్టుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తనను కలిసిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకున్న పవన్..రైతులతో నేరుగా మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పొలంలోకి దిగి పంట దెబ్బతిన్న పరిస్థితులను గమనించారు. ఈ పర్యటన మొత్తం రైతుల సాధక బాధలు వినడంతోనే సాగింది.డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయి పర్యటనలో ఎక్కువ సేపు గడపటం, నీళ్లు, బురదను లెక్క చేయకుండా పొలాల్లో తిరగడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. పవన్ పర్యటన అంటే లేనిపోని హడావుడి ఉంటుందని విమర్శిస్తూ ఉంటుంది వైసీపీ. ఇప్పుడు పవన్ ఫీల్డ్ విజిట్‌పై కూడా ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సేనాని పర్యటనలో ఎక్కడా హంగామా కనిపించలేదని అంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోడానికి పవన్ చూపిన చొరవ రైతులను ఆకట్టుకుందని అంటున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో ఆధ్యాత్మిక పర్యటన..ఆ తర్వాత రోడ్డు పక్కన కూరగాయలు, కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకునే వ్యాపారులను పవన్ పలకరించారు.ఎంత సినీ స్టార్ అయినా..పూర్తిగా పొలిటికల్ లీడర్‌గా..బాధ్యతాయుతమైన డిప్యూటీ సీఎం పోస్ట్‌లో పవన్ చూపించిన చొరవ..రైతులను ఎంతగానో ఆకట్టుకుందట. పవన్ గ్రౌండ్ లెవల్ టూర్‌పై జనసేన క్యాడర్ కూడా హ్యాపీగా ఉందట. వైసీపీ విమర్శలకు చెక్ పెట్టేలా తమ అధినేత రైతులను పరామర్శించడం..ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంపై హ్యాపీగా ఫీల్ అవుతున్నారట. మొత్తం మీద పవన్ ఫీల్డ్ విజిట్లు..వైసీపీ విమర్శలకు చెక్ పెట్టినట్లు అయిందన్న టాక్ అయితే వినిపిస్తోంది.

# 95 ఏళ్ళ వయసు.. ఏళ్లుగా దివ్యాంగులకు అన్నదానం, ఆర్థిక సాయం..

శ్రీకాకుళం, నవంబర్ 3,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలోని కాశిబుగ్గ లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పదిమంది దాకా దుర్మరణం చెందారు. ఇందులో చిన్న పిల్లలు కూడా ఉన్నారు.. ఇక ఈ ప్రమాదం నేపథ్యంలో రకరకాల విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎక్కడో మారుమూల కాశీబుగ్గ ప్రాంతంలో ఈ తరహా సంఘటన జరగడానికి కారణం ఏంటి? పూర్తిగా ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ఈ ఆలయానికి ఈ స్థాయిలో జనం ఎందుకు వచ్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి.కార్తీక మాసం కావడంతో వెంకటేశ్వర స్వామి గుడికి భక్తులు భారీగా వచ్చారు. వాస్తవానికి ఈ ఆలయం 2023 లో నిర్మాణం పూర్తయింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన 90 సంవత్సరాల హరి ముకుంద పండ ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈయనకు 50 ఎకరాల భూమి ఉంది. పది ఎకరాల్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. హరి ముకుంద్ రాజ వంశానికి చెందినవాడు. ఈయన ఒకసారి తిరుమల తిరుపతి వెళ్లారు.. స్వామివారిని దర్శనం చేసుకునే క్రమంలో ఈయనకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత అతనే పది కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించాడు. 2023లో ఈ ఆలయం అందుబాటులోకి వచ్చింది. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్స్ ఈ గుడి గురించి రకరకాల వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వదిలారు. దీంతో ఈ గుడి గురించి చాలామంది తెలుసుకొని.. ఈ ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని వచ్చారు. పైగా కార్తీక మాసం కావడంతో భక్తులు అధికంగా వచ్చారు. ఇదే సమయంలో ఆలయంలో నిర్మించిన రెయిలింగ్ కూలిపోయింది.

దీంతో భక్తులు ఒకరి మీద ఒకరు పడి తొక్కిసలాట చోటు చేసుకుంది..ఈ ప్రమాదంలో 10 మంది దుర్మరణం చెందారు.కాశీ బుగ్గ ఆలయ ధర్మ కర్త పేరు హరి ముకుంద్ పండ వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. ప్రతి సోమవారం అంధులు, దివ్యాంగులకు అన్నదానం చేస్తారు. ఒక్కొక్కరికి ?300 చొప్పున ఆర్థిక సాయం చేస్తారు. కొందరికి అయితే చేయడానికి ఒకసారి ఐదు నుంచి పదివేల వరకు చెక్కులు ఇస్తారు. హరి ముకుంద తల్లికి దాదాపు 50 ఎకరాల వరకు భూమి ఉంది. ఇందులో కొబ్బరి, మామిడి, జీడి మామిడి తోటలు ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో దాతృత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్టు హరి ముకుంద పలు ఇంటర్వ్యూలలో వెల్లడించారు. ఈ ఘటనపై ఆయనగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదన్నారు.

# విజయసాయిరెడ్డి ఎక్కడ...

నెల్లూరు, నవంబర్ 3,




ఏపీలోఉవ్వెత్తున ఎగసిన చాలామంది నేతలు ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. వైసిపి హయాంలో ఒక వెలుగు వెలిగిన వారంతా వ్యూహాత్మక సైలెంట్ లో ఉన్నారు. మాజీమంత్రులు అనిల్ కుమార్ యాదవ్, ఆర్కే రోజా వంటి నేతలు గత కొద్ది రోజులుగా కనిపించడం లేదు. మొన్న ఆ మధ్యన రోజా మధ్య మధ్యలో బయటకు వచ్చి కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసేవారు. అనిల్ కుమార్ యాదవ్ సైతం నెల్లూరు వచ్చి ప్రెస్ మీట్ లు పెట్టారు. కానీ ఇటీవల పెద్దగా కనిపించడం లేదు. వారిని అలా విడిచిపెడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన విజయసాయిరెడ్డి సందడి కూడా లేదు. ఎక్కడ ఉన్నారో ఎవరికి తెలియడం లేదు. కనీసం బహిరంగంగా కూడా కనిపించడం లేదు. మొన్న మధ్యన లిక్కర్ స్కాంలో విచారణకు పిలిచింది ప్రత్యేక దర్యాప్తు బృందం. అయితే తనకు పని ఉందని.. తరువాత వస్తానని చెప్పిన విజయసాయిరెడ్డి తర్వాత ఆచూకీ లేకుండా పోయారు. నెలలు గడుస్తున్నా విజయసాయి రెడ్డికి తీరిక దొరకలేదన్నమాట. అదే సమయంలో విజయసాయిరెడ్డిని సీట్ సైతం పట్టించుకోవడం మానేసింది.రాజకీయాల్లో దూకుడు తనం అంత మంచిది కాదని విజయసాయిరెడ్డి ద్వారా తెలుసుకోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి ఎగిరి పడేవారు. సోషల్ మీడియాలో చిన్న పెద్ద తేడా లేకుండా విరుచుకుపడేవారు. చంద్రబాబుతో పాటు లోకేష్ ను ఇష్టం వచ్చినట్లు తిట్టేవారు. చివరకు రామోజీరావును సైతం విడిచి పెట్టేవారు కాదు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణను అయితే బూతులు తిట్టేవారు. కానీ అదంతా అధికారంలో ఉన్నప్పుడు. ఇప్పుడు అధికారం కోల్పోయేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏ పార్టీకి చెందని వ్యక్తిగా మిగిలిపోయారు.ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టులు జరిగాయి. కేసులు నమోదవుతున్నాయి. లిక్కర్ స్కామ్ కేసులో చాలామంది వ్యక్తులు లోపలికి వెళ్లారు. చివరకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైతం సుదీర్ఘకాలం జైలులోనే ఉండిపోయారు. ఇంకా సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఆయనకు బెయిల్ లభించడం లేదు. ఇంకోవైపు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం జైలు గోడలోనే ఉన్నారు. ఇంత జరుగుతున్నా విజయసాయిరెడ్డి అరెస్టు మాత్రం జరగడం లేదు. ఆయన జోలికి వెళ్లడం లేదు. జగన్ శిబిరంలో ఆందోళనకు అదే కారణం. అదే సమయంలో విజయసాయిరెడ్డి సేఫ్ జోన్లోకి వెళ్లిపోయారని అనుమానిస్తున్నారు. ఆయన నుంచి ఎటువంటి కదలికలు లేకపోవడంతో వైసిపిలో మరింత ఆందోళన పెరుగుతోంది.

# పీకేకు కింగ్ మేకర్ ఆశలు

పాట్నా, నవంబర్ 3,



ప్రశాంత్ కిశోర్.. అలియాస్ పీకే.. దేశమంతటికీ తెలిసన పేరు.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా సుపరిచితం.. తెలంగాణలో ఒకసారి కేసీఆర్ పార్టీని, ఏపీలో వైఎస్ జగన్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చాడు. ఎన్నికల వ్యూహకర్తగా గుర్తింపు పొందిన పీకే.. తన సొంత రాష్ట్రం బిహార్‌లో రెండేళ్ల క్రితం జన్‌సురాజ్ పేరుతో సొంత పార్టీ పెట్టుకున్నాడు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. అన్ని పార్టీల గెలుపోటములను నిర్దేశించే పీకే.. తన పార్టీ గెలుపు ఓటములను మాత్రం అంచనా వేయడంలో విఫలమైనట్లే కనిపిస్తోంది. ఎందుకంటే.. ఈ ఎన్నికల్లో గెలిస్తే 150 సీట్లు వస్తాయి? ఓడితే 10 సీట్లు వస్తాయని పేర్కొనడమే ఇందుకు నిదర్శనం.బిహార్‌లో తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న జరుగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండగా, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపాయి. ఆయన తాజా ఇంటర్వ్యూలో "మా పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది, కానీ ప్రజలు తిరస్కరిస్తే 10కి పరిమితం కావొచ్చు" అని పేర్కొన్నారు. ఈ స్పష్టత ఆయన ధీమా, అలాగే వాస్తవ స్పృహను సూచించింది.ఎన్నికలలో తాను ఎన్ని సీట్లు గెలుస్తారని అంచనా వేస్తున్నారని ప్రశ్నించగా, కిశోర్ సమాధానం రాజకీయ వ్యూహకర్తగా చెప్పారు. "జనసామాన్యుడు దీర్ఘకాల రాజకీయ నిరాశలో ఉన్నాడు. కొత్త ప్రత్యామ్నాయం గుర్తించడానికి విశ్వాసం అవసరం. జన్సురాజ్ ప్రజలలో అంచెలంచెలుగా నమ్మకం పెంచుకుంటోంది" అని ఆయన స్పష్టం చేశారు. అలాగే తన స్వీయ పోటీపై మాట్లాడుతూ, "నేనేం ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. కర్గాహర్ నుంచి పోటీ చేస్తానని చెప్పిను తప్ప, ఇంకా తేల్చలేదు" అని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దశాబ్దాలుగా మహాఘట్‌బంధన్ (ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి), ఎన్‌డీయే (బీజేపీ ఆధ్వర్యం) కూటముల మధ్యే అధికారం మారుతోంది. కానీ కిశోర్ మాటల్లో "ఇప్పటికే బిహార్ ఓటర్ల మూడవ వంతు ఈ రెండు కూటములను ఇష్టపడడం లేదు" అని తెలిపారు. ఆయన అంచనా ప్రకారం, 160?170 నియోజకవర్గాలలో జన్‌జురాజ్ బలమైన పోటీ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక పీకే పొత్తుల అంశంపై గట్టి వైఖరిలో ఉన్నారు. "ఎన్నికల ముందు కానీ, తర్వాత కానీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోం. ప్రజలు మాకు పూర్తి మద్దతు ఇవ్వకపోయినా, మా పాదయాత్ర, సామాజిక చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ అస్పష్ట ఫలితాలు వస్తే, నేతలు పార్టీలు మార్చే పరిస్థితి తలెత్తవచ్చని వ్యాఖ్యానించారు. "అది వారి భయం, దౌర్బల్యం. నేను వారిని ఆపలేను" అని ఆయన వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది ? నవంబర్ 6, 11 తేదీల్లో. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు. ఫలితాల తర్వాత బిహార్ రాజకీయ పటంలో జన్ సురాజ్ పార్టీ నిజంగా మూడో శక్తిగా ఎదుగుతుందా లేదా అన్నది నిర్ణయాత్మకం కానుంది. ఇదే ప్రశాంత్ కిశోర్‌కు నాయకుడిగా తొలి పెద్ద పరీక్ష.. ఓట్ల ద్వారా ప్రజలు ఆయన కొత్త రాజకీయ ప్రస్థానానికి దారిచూపుతారో లేదో చూడాలి.

# అమెరికాకు 62 వేల కోట్ల నష్టం

## ఒడిదుడుకుల్లో ఆర్థికం

న్యూయార్క్, నవంబర్ 3

ఏ ముహూర్తంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాడో తెలియదు గాని.. ఆ దేశానికి ఏది కూడా కలిసి రావడం లేదు. ఆంక్షలు.. సుంకాలు.. ప్రపంచ దేశాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు ట్రంప్. ఒక రకంగా ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపిస్తున్నాడు. వాస్తవానికి ట్రంప్ విధిస్తున్న సుంకాలవల్ల ప్రపంచ దేశాల కంటే అమెరికాకే నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తించడం లేదు. ఏమాత్రం లెక్కలోకి తీసుకోవడం లేదు.ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతోంది. అమెరికాలోని విపక్ష పార్టీల నేతలు కూడా ట్రంప్ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అమెరికాలో కీలక బిల్లుల విషయంలో విపక్ష పార్టీ నిరసన వ్యక్తం చేసింది. బిల్లుల విషయంలో అధికార పార్టీ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్ డౌన్ అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గడిచిన 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీనివల్ల అమెరికాలో ఏకంగా 62,000 కోట్ల సంపద ఆవిరి అయిపోయింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే 11 బిలియన్ డాలర్ల సంపద ఆవిరి అయిపోతుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ పేర్కొంది. ఈ షట్ డౌన్ చాప కింద నీరు లాగా విస్తరిస్తోందని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఊహించిన దానికంటే అతిపెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో 1981 నుంచి షట్ డౌన్ అనేది కొనసాగుతూ వస్తోంది. అమెరికా ప్రభుత్వం ఇప్పటివరకు 10 సార్లు మూతపడింది. అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత 2018 -19 కాలంలో దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. అమెరికా దేశ చరిత్రలోనే అతిపెద్ద సుదీర్ఘమైన మూసివేత అని అక్కడి నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చట్టసభ సభ్యుల మధ్య ఏమాత్రం రాజ కుదరడం లేదు. ఈ ప్రకారం తీసుకుంటే గత రికార్డును ఈసారి చోటు చేసుకున్న షట్ డౌన్ బద్దలు కొడుతున్న అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే అమెరికా జాబ్ మార్కెట్ చాలా బలహీనంగా ఉంది. షట్ డౌన్ ప్రభావం జాబ్ మార్కెట్ మీద తీవ్రతగా అనిపిస్తోంది. ఆర్థిక విధానాలు ఏమాత్రం బాగోలేదు. పైగా రాజకీయంగా కూడా ట్రంప్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కంపెనీలు పెట్టుబడి పెట్టే విషయంలో ఆలోచిస్తున్నాయి. మిగతా కంపెనీలు కృత్రిమ మేధ, ఆటోమేషన్ మీద ఆధారపడుతున్నాయి. ఇవన్నీ కూడా ఉద్యోగులకు నరకం చూపిస్తున్నాయి.

# కోట్లు ఖర్చు పెట్టినా... వాన చుక్క పడలేదు

న్యూఢిల్లీ, నవంబర్ 3,



ప్రభుత్వాలు పెట్టుబడి పెడితే.. తద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరాలని, ఆదాయం రావాలని, పర్యాటకులను ఆకర్షించాలి అని భావిస్తాయి. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తాయి. బడ్జెట్ అంచనా వేస్తాయి. పనులు చేపట్టే కాంట్రాక్టర్/ఏజెన్సీ పనితీరు తెలుసుకుంటారు. తర్వాతే ముందుకు వెళ్తారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం ఇవన్నీ చేసింది. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. కానీ ఫలితం మాత్రం తీవ్ర నిరాశపర్చింది. పెట్టుబడి అంతా ఆకాశంలో పోసిన పన్నీరైంది. కొన్నేళ్లుగా కాలుష్యంతో దేశ రాజధాని శీతాకాలంలో కాలుష్యంతో సతమతమవుతోంది. ప్రజలు వ్యాధులుబారిన పడుతున్నారు. దీంతో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రూ.3.2 కోట్లతో క్లౌడ్ సీడింగ్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఐఐటీ కాన్పూర్ సహకారంతో మూడు ట్రయల్స్ నిర్వహించారు. అయితే, ఒక్క చుక్క వర్షం కూడా రాలేదు. అక్కడి వాతావరణంలో తక్కువ మేఘాల తేమ (10?20%) ఉన్న కారణంగా ఈ ప్రయోగం విఫలమైంది. సాధారణంగా క్లౌడ్ సీడింగ్‌కు 50% పైగా తేమ అవసరం అని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.ప్రతి ట్రయల్‌కి సాధారణంగా రూ.35?64 లక్షలు ఖర్చు అయ్యింది. మొత్తం 9 ట్రయల్స్ కోసం రూ.3.21 కోట్లు కేటాయించింది ఢిల్లీ ప్రభుత్వం. ఇది విఫలమైనా ఇంకా మరో ప్రయోగాల కోసం ప్రణాళికలు కొనసాగడం విమర్శలకు దారితీస్తోంది. ఖర్చు చేసినప్పటికీ, ఎలాంటి వర్షం లేకపోవడం నిరాసక్తత కలిగించింది. పరిశోధన సంస్థలు ఈ విధానం తాత్కాలికమే అని స్పష్టం చేశాయి. వర్షం కురిస్తే చిన్నకాలం కాలుష్యం తగ్గొచ్చు, కానీ మళ్లీ రెండు రోజుల్లో కలుషిత స్థాయి పెరుగుతుంది. ఇందులో పెట్టుబడి పెడితే, అసలు కాలుష్య మూలాలను పరిష్కరించేందుకు దృష్టి దూరమవుతుందని పేర్కొంటున్నారు.ప్రభుత్వ వ్యూహంలో రాజకీయ ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తోంది. ఢిల్లీ కాలుష్యానికి క్రమంగా పరిష్కారం లభించాలంటే, వాస్తవికంగా ప్రాథమిక కాలుష్య మూలాలపై దష్టిసారించాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. అంతిమంగా, కృత్రిమ వర్ష ప్రయోగాలు ఢిల్లీ కాలుష్యాన్ని తరచూ తగ్గించలేకపోవడం ఖర్చుతో కూడుకున్న ఆశప్రయత్నంగా మిగిలింది

# సగం పూర్తయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు

సికింద్రాబాద్, నవంబర్ 3,



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రపంచస్థాయి సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. రూ. 714.73 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ అభివృద్ధిలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ-లెవల్ కార్ పార్కింగ్, ఎయిర్ కాంకోర్స్, ట్రావెలేటర్‌తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల వంటి అత్యాధునిక పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో రూపుదిద్దుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రతిష్టాత్మక 'అమృత్ భారత్ స్టేషన్' పథకంలో భాగంగా... ఈ స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు దాదాపు సగం పూర్తయ్యాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ట్విట్టర్ వేదికగా ఈ ప్రాజెక్టు పురోగతిని వెల్లడించారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 714.73 కోట్లు వ్యయం చేస్తోంది. మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం.. ఈ మహత్తర ప్రాజెక్టులో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయి . ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునికీకరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారుఈ ప్రాజెక్టు పూర్తయితే .. రైల్వే నెట్‌వర్క్ మరింత బలపడటంతో పాటు.. ప్రయాణికులకు అత్యాధునిక, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంతే కాకుండా.. ప్రస్తుతం అక్కడ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కింగ్ స్థలం లేకపోవడం.. దుమ్ము, ధూళితో స్టేషన్ కు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి.ఇక వాటికి త్వరలోనే చెక్ పెట్టే విధంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే సికింద్రాబాద్ స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా పాత నిర్మాణాలను మరమ్మతు చేయడమే కాకుండా.. సరికొత్త నిర్మాణాలను చేపట్టడం ద్వారా స్టేషన్‌ను పూర్తిగా పునర్నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే రైల్వే ప్లాట్‌ఫాం భవనం పూర్తయింది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు వివరాలు ఇలా ఉన్నాయి.బేస్‌మెంట్, సౌత్ మెయిన్ బిల్డింగ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది స్టేషన్‌కు ప్రధాన ముఖద్వారంగా నిలవనుంది. బేస్‌మెంట్‌తో కూడిన నార్త్ మెయిన్ బిల్డింగ్, నార్త్ వైపు మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ పనులు జరుగుతున్నాయి. ఇది వాహనాల పార్కింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించనుంది. ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలను చేరుకునేందుకు వీలుగా ఎయిర్ కాంకోర్స్ నిర్మాణం జరుగుతోంది.అలాగే.. ప్లాట్‌ఫాంలపై కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం ఏర్పాటు పనులు పూర్తయితే ఎండ, వర్షం నుండి ప్రయాణికులకు రక్షణ లభిస్తుంది. కాజీపేట్ వైపు, హైదరాబాద్ వైపు రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మిస్తున్నారు. వీటితో పాటు.. స్టేషన్ వెంట ఫుట్ ఓవర్ బ్రిడ్జ్-కమ్ ట్రావెలేటర్ ఏర్పాటు చేయడం అనేది ప్రయాణికుల సౌకర్యాన్ని మార్చనుంది. ఈ మొత్తం మౌలిక సదుపాయాల కల్పనతో సికింద్రాబాద్ స్టేషన్.. తెలంగాణకు ప్రవేశ ద్వారంగా అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు.

# ఇంద్రప్రస్థగా న్యూఢిల్లీ...

న్యూఢిల్లీ, నవంబర్ 3,

దేశ రాజధాని ఢిల్లీ పేరు మారే చాన్స్ ఉందా? ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలంటూ ఇప్పటికే విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. లేటెస్టుగా భారతీయ జనతా పార్టీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ ఇదే డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ. వందల వేల ఏళ్ల చరిత్ర ఉన్న చారిత్రక నగరం. మనకు స్వాతంత్ర్యం రాకముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీషర్లు, అంతకుముందు మొఘల్స్, అంతకుముందు ఢిల్లీ సుల్తానేట్, ఇంకా ముందు పృధ్వీరాజ్ చౌహాన్ లాంటి రాజపుత్ర వీరులు ఢిల్లీ రాజధానిగా పరిపాలించారు. చరిత్ర పొరలను తవ్వుకుంటూ వెళితే, ఇది మహా భారత కాలానికి చేరుతుందని చెబుతారు. భారతంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ ఇదేనని హిందువుల నమ్మకం.ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, అది మన దేశ చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని బీజేపీ ఎంపీ ఖండేల్వాల్ చెబుతున్నారు. ఓల్డ్ ఢిల్లీ రైల్వేస్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈమేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మహా భారత కాలంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ?ఇప్పటి ఢిల్లీ నగరంగా మారిందని హిందూ సంఘాలు చెబుతున్నాయి.ఢిల్లీ పేరు మార్పు డిమాండ్‌కు మద్దతుగా వాళ్లు కొన్ని రీజన్లు చెబుతున్నారు. యమునా తీరంలో ఇంద్రప్రస్థ నగరం నిర్మాణం జరిగిందని, పాండవుల కోసం దేవశిల్పి విశ్వకర్మ దీన్ని నిర్మించారని మహా భారతం చెబుతోంది. ఇక ఢిల్లీలోని పురానా ఖిల్లా ప్రాంతమే ఇంద్రప్రస్థ అని హిందుత్వ సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. ఢిల్లీ నగర మూలాలు ఇంద్రప్రస్థలో ఉన్నాయనే వాదనను వాళ్లు ముందుకు తెస్తున్నారు. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, దేశ చారిత్రక, సాంస్కృతిక మూలాలను కాపాడవచ్చనే వాదన వినిపిస్తున్నారు ఇప్పుడు ఢిల్లీలో బీజేపీ అధికారంలో ఉంది. అటు కేంద్రాన్ని కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పరిపాలిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలనే డిమాండ్‌పై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# కేబినెట్ నుంచి ఆ ముగ్గురు ఔట్

హైద్రాబాద్, నవంబర్ 3

సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో భారీ మార్పులకు ముహూర్తం దగ్గర పడుతుందా.? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడింట్‌గా ఉన్న అజారుద్దీన్‌ను..జూబ్లీహిల్స్ బైఎలక్షన్ ఈక్వేషన్‌లో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ..చకాచకా అజార్‌ను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఇక ఇప్పుడు అజారుద్దీన్ రాకతో..ఇక క్యాబినెట్‌లో మిగిలిన ఖాళీలు రెండే. వాటిని కూడా భర్తీ చేయాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారట. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతర్వాత..పూర్తిస్థాయి క్యాబినెట్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారట రేవంత్ రెడ్డి. అజార్ ఎంట్రీకి ముందున్న మూడు బెర్తుల పీటముడిని.. ఇప్పుడు రెండింటికి తగ్గించారు. అయితే కొత్తగా ఇద్దరిని క్యాబినెట్‌లోకి తీసుకునే సమయంలోనే మంత్రివర్గ ప్రక్షాళన చేయాలని కూడా రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. ఇందుకోసం హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నట్లు టాక్. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరు ఆధారంగా..చేరికలు-తీసివేతలు ఉంటాయన్న ప్రచారం సాగుతోంది. ఇప్పటికే మంత్రుల వర్క్ ప్రోగ్రెస్‌పై ఢిల్లీకి రిపోర్టులు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు పోస్టులు దక్కేదెవరికి అన్నదానిపై ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో చర్చ జరుగుతోంది. మంత్రి పదవి ఆశావహుల లిస్ట్ పెద్దగానే ఉంది. అయితే అమాత్య రేసులో ఉన్న ఇద్దరు సీనియర్ నేతలను రేవంత్ రెడ్డి..వ్యూహాత్మకంగా సైడ్ చేశారన్న టాక్ వినిపిస్తోందిసుదర్శన్‌రెడ్డికి క్యాబినెట్ హోదాతో ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌ను చేశారు. అలా ఇద్దరిని క్యాబినెట్ రేస్ నుంచి తప్పించినట్లు అయిందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి రేసులో ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి అధిష్టానం హామీ ఇచ్చి ఉండటంతో ఆయనకు దాదాపుగా క్యాబినెట్ బెర్త్ ఖాయమంటున్నారు. ఇక మిగతా వారికి చీఫ్ విప్‌తో పాటు ఇతర పదవులను కట్టబెడుతారని అంటున్నారుఅయితే క్యాబినెట్ ప్రక్షాళనలో భాగంగా..ఇద్దరు లేదా ముగ్గురి పదవి ఊస్ట్ అయ్యే అవకాశం ఉందట. ఇద్దరు బీసీ, ఒక ఓసీ మంత్రిని తప్పించి..వారి స్థానంలో అదే..సామాజిక సమీకరణలు కలిసి వచ్చేలా..కొత్తవారికి చోటు కల్పిస్తారని అంటున్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి..ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వారిని క్యాబినెట్‌లోకి తీసుకుంటారట.నిజామాబాద్ నుంచి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఛాన్స్ దక్కొచ్చంటున్నారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని క్యాబినెట్‌లోకి తీసుకుంటే..ఆయన సోదరుడు వెంకట్ రెడ్డిని తప్పించే అవకాశం లేకపోలేదట. దీంతో తమ్ముడి కోసం అన్న మంత్రి పదవి త్యాగం చేయడం తప్పదా.? అన్న చర్చ మొదలైంది. త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణ..ఇప్పటినుంచే కొందరిలో గుబులు రేపుతుంటే..మరికొందరిలో మాత్రం ఆశలు రేపుతోంది. అదృష్టం వరించేదెవరికో.? ఉన్న పదవి ఊస్ట్ అయ్యేదెవరిదో వేచి చూడాలి మరి.

# జూబ్లీని శాసించనున్న యువత

హైద్రాబాద్, నవంబర్ 3, జూబ్లీహిల్స్ బైపోల్ రాజకీయం హీటెక్కింది. రోజురోజుకు అధికార, ప్రతిపక్షాలు విమర్శలతో ప్రచారాన్ని మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది మూడు ప్రధాన పార్టీలు మరింత జోరుగా రంగంలోకి దిగాయి. ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక అంశం యువతే కావచ్చని నిపుణులు అంటున్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం.. నియోజకవర్గంలోని 4,01,365 మంది ఓటర్లలో యువత కూడా భారీగానే ఉన్నారు.1,30,042 మంది 18 నుంచి 35 సంవత్సరాల వయసు గలవారు, ఇందులో దాదాపు 85 శాతం మంది విద్యావంతులు. మరో 46,716 మంది ఓటర్లు 36 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు ఉన్నారు.ఈ ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు ఐటీ నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సోషల్ మీడియాపై పట్టు ఉన్న టీమ్స్‌ను నియమించుకున్నాయి. యువతను చేరుకునేందుకు ఉన్న మార్గాల కోసం భారీగా ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంమది. యువత కోసం కార్యక్రమాలను కూడా ప్లాన్ చేస్తున్నాయి. యువత సోషల్ మీడియాలో చురుగ్గా ఉండటంతో, డిజిటల్ ప్రచారాలను వేదికగా చేసుకుంటున్నాయి పార్టీలు.మె?త్తం ఓటర్లలో 1,53,848 మంది 40 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసుగల ఓటర్లు కూడా కీలలక పాత్ర పోషిస్తారు. ఇందులో జీతాలు పొందే ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. దాదాపు 62,499 మంది ఓటర్లు 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు.మధ్య వయస్కులైన ఓటర్లను ఆకర్శించేందుకు పార్టీలు సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నాయి. పాలక పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గురించి చెబుతోంది. బీఆర్ఎస్ పార్టీ తమ హయాంలోని కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను గుర్తు చేస్తోంది. ఇక బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది.పోలింగ్‌కు కేవలం కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో ప్రచారం ఊపందుకుంది. 30 నుంచి 39 వయసు గల వారిలో 96,185 మంది ఓటర్లు ఉన్నారు. 40 నుంచి 49 సంవత్సరాల వయస్సు గలవారు 87,492, 50 నుంచి 59 మధ్య 67703 మంది ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయసు ఓటర్లు 12,380 మంది ఉన్నారు. 20 నుంచి 29 ఏళ్ల వయస్సు వారు 72540 మంది ఓటర్లు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- కాలేజ్ యాజమాన్యం అధ్యాపకులకు వేతన సంఘ జీతాలు చెల్లించాలి..
- ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో అమలు చేయాలి..
- డిమాండ్ చేసిన : టిఎస్టిసిఈఏ..



హైదరాబాద్, నవంబర్ 03 :ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని శనివారం సాయంత్రం 7 గంటలకి ఆన్లైన్ గూగుల్ మీట్ లో టిఎస్టిసిఈఏ మీటింగ్ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు జీతాలు లేక మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి సంవత్సరం విడుదల చేయాలని ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రస్తుతం 8500 కోట్ల రూపాయల ఫీజుల బాకీ ఉన్నది. అధ్యాపకుల జీతాలు తెలంగాణ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982 చాప్టర్- 14, సెక్షన్- 84 ప్రకారంగా ప్రతి నెల ఒక తేదీన ఉద్యోగులకి జీతాలు చెల్లించాలని ఉన్నది. కాని కళాశాలలు ఏ మాత్రం చెల్లించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యా హక్కు చట్టం ప్రకారంగా నెలవారీగా అట్టి బోర్డు ద్వారా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.7వ వేతనం పేరుతో అధ్యాపకుల జీతాలు అధ్యాపకుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి తిరిగి తీసుకోవడం బంద్ చేయాలి. కొన్ని కాలేజీలు కొంత శాతం జీతాలు చెల్లించడం జరుగుతుంది. మరికొన్ని కాలేజీలు జీతాలు రిటర్న్ ఇచ్చినందుకు కొంత అమౌంట్ ఇస్తున్నారు.. జీతాలు అడిగితే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982, చాప్టర్- 14, సెక్షన్ - 79 ప్రకారంగా ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో 1:2బీ6 అమలు చేయాలి.. అధ్యాపకులకు గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీ ఉండాలని ఉన్న కాలేజీలు అమలు చేయడం లేదు,దీనితో అధ్యాపకులకు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులవుతారు. ఎవరు న్యాయం చేస్తారో చెప్పాలి. కావున ప్రతి ఒక్కరికీ గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీ అమలు చేయాలని కోరుతున్నాం. పబ్లిక్ సెలవు దినాలలో కూడా కాలేజ్ ల నిర్వహణ చేపట్టి అధ్యాపకులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారంగా రెండవ శనివారం, నాలుగో శనివారం సెలవు దినాలు ఉన్న పాటించడం లేదు. పబ్లిక్ సెలవు దినాలను సెలవు దినాలుగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో అయినేని సంతోష్ కుమార్, డి శ్రీనివాస్, బి.అనంత రామ్, కె.రాజు, సందీప్,సంజయ్ , ఉపేందర్ , అనూప్ , శ్రీను , దేవ్ సింగ్ మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి హరీశ్ రావును పరామర్శించిన యునైటెడ్ టీం

కరీంనగర్, నవంబర్ 03 ( భారత శక్తి) : సిద్దిపేట



ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనార్టీస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నిసార్ హైదరాబాద్ లోని కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో హరీశ్ రావును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు.వారి వెంట యునైటెడ్ టీం సభ్యులు మొహమ్మద్ హాజీ ఇబ్రహీం ఖాన్ షఫీక్ పాషా టీం సభ్యులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 3 (భారత శక్తి): రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం భైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%జజ×%) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు.

పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయాలి

### –తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు– మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్

సూర్యాపేట, భారతశక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 3:

ఇటీవల కురిసిన మెంతా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతుల యొక్క పంటను అంచనావేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని చరిత్ర లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తెలంగాణ రైతు సంఘంరైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ మూలంగా జిల్లాలో వరి పంట పూర్తిగా దెబ్బతిని పోయి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట చేతికందేలోపే మొంథా తుఫాన్ తుఫాను వచ్చి రైతులను నిండా ముంచిందన్నారు. తుఫాను మూలంగా పత్తి రంగు మారడంతో సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయడంలో తీవ్ర జాతీయాన్ని రంగు మారడంతో సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి పంట నేలకొరిగి నీటిపాలైందని అన్నారు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని పంచరావ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు పత్తికి 70 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పంట నష్టపోతుంటే పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు ఇప్పటివరకు పంట నష్టపరిహారాన్ని ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు ఎన్నికల మీద కాంట్రాక్టుల మీద ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ రైతాంగంపై లేదని విమర్శించారు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా రైతాంగం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు.



ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో ధాన్యాన్ని రోజుల తరబడి నిల్వచేసిన కొనుగోలు జాప్యం చేస్తున్నారని అన్నారు ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా అధికారులను కదిలించి పంట రాష్ట్ర పరిహారం వివరాలు తెలుసుకొని పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి దండా వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి దండా వెంకటరెడ్డి,షేక్ సైదా,దుగ్గి బ్రహ్మం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,నారాయణ వీరారెడ్డి, అవిరే అప్పయ్య,మేరెడ్డి కృష్ణారెడ్డి పందిరి సత్యనారాయణ రెడ్డి, మేకనబోయిన శేఖర్, ఉపేందర్,సైదులు ఎస్కే కాజాబి, మారం చంద్రారెడ్డి దండ శ్రీనివాస్ రెడ్డి పరమేష్ రావులపెంట ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాండ్ బాల్ పోటీలకు బైంసా ఆల్ఫోర్స్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 3 (భారత శక్తి): సోమవారం ఆదిలాబాద్ లో నిర్వహించిన అండర్ 17 ఎస్. జి. ఎఫ్. హ్యాండ్ బాల్ పోటీలలో బైంసా ఆల్ఫోర్స్ విద్యార్థులు బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి అర్బాజ్ ఖాన్, బాలికల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని దుర్గ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.



# ఉచిత డయాబెటిక్ యోగా శిబిరం

## డయాబెటిస్ పై నియంత్రణ సహజ ఆరోగ్య మార్గం

కరీంనగర్, నవంబర్ 3(భారతశక్తి ప్రతినిధి ):ప్రపంచ మధుమేహ (డయాబెటిస్)దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, జిల్లా 320జీ పతంజలి యోగా సమితి జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ సిపి గౌస్ అలం సహకారంతో ఉచిత డయాబెటిక్ యోగా శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరం సోమవారం నుంచి 14రోజులు నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయం 6:00 నుండి 7:30 వరకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని అస్త్ర కన్వెన్షన్ హాల్ లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



**శిబిరం లక్ష్యం:**

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ (షుగర్) వ్యాధి వేగంగా వ్యాపిస్తోంది. డబ్ల్యు హెచ్ ఓ 2021 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 800 మిలియన్లకు పైగా బాధితులు ఉండగా, తెలంగాణలో 14% మందికి పైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, డయాబెటిస్‌ను సహజ పద్ధతిలో నియంత్రించేందుకు, ప్రజల్లో ఆరోగ్య స్పృహను పెంచేందుకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

**యోగా తో ప్రయోజనాలు:**

ఆరోగ్యమే జీవనానికి పునాది అనే సూత్రం ప్రకారం, యోగా ద్వారా ఒత్తిడి తగ్గడం, రక్త చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండటం, హార్మోన్ సమతుల్యత మరియు రక్త ప్రసరణ మెరుగుపడటం వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

**శిబిరం ముఖ్యాంశాలు:**

ఇంటిగ్రేటెడ్ యోగా, డయాబెటిక్ యోగాసనాలు

ప్రాణాయామం, ధ్యానం, సూక్ష్మ వ్యాయామాలు, సూర్యనమస్కారాలు

యజ్ఞ సహిత యోగ, ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, ఒత్తిడి నియంత్రణ పద్ధతులపై నిపుణుల మార్గదర్శకత్వం.

ఉచిత డయాబెటిస్ %ద% బ్లడ్ ప్రెజర్ టెస్టులు నిర్వహించబడును.


**పాల్గొనదగిన వారు:**

పోలీస్ శాఖ సిబ్బంది, వారి వారి కుటుంబ సభ్యులతో పాటు కరీంనగర్ పట్టణ ప్రజలు, డయాబెటిస్, ప్రీ–డయాబెటిస్, ఆరోగ్యాభిలాషులు యోగా ప్రేమికులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చున్నారు.

హర్ ఘర్ యోగ, హర్ దిన్ యోగ (ప్రతి ఇంటికి యోగ – ప్రతి దినం యోగ) అనే నినాదంతో, ప్రతి రోజు యోగా చేసి కరీంనగర్‌ను ఆరోగ్య పట్టణంగా మార్చాలని ఆయోజకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి 10 రోజుల జైలు శిక్ష

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు%–% జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా




బ్యూరో నవంబర్ 3 (భారత శక్తి): దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్వ గ్రామానికి చెందిన బనావత్ ప్రసాద్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పోలీసులు పట్టుబడాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ఈరోజు విచారణలో రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ నర్సయ్య గారు నిందితునికి మోటార్ వాహనాల చట్టం ప్రకారం 10 రోజుల జైలు శిక్ష విధించారు.


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ…"మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు.ప్రమాదకరంగా వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

### –అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు
### –ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
### –హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

వేములవాడ, నవంబర్ 03 (భారత శక్తి ): రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా,మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.

జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపునిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు.ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (భారత శక్తి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 03 (భారత శక్తి) : ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్ లైన్ లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ,డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.??

# శివాలయానికి పోటెత్తిన భక్తజనం
## శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం





మణుగూరు,నవంబర్ 03 (భారతశక్తి): పవిత్ర కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో శ్రీ నీలకంఠేశ్వర సతిసమేత నీలా సుందరి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులంతా ఆలయానికి పోటెత్తారు. పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం. ఈ మాసంలో శివుడిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. కార్తీక మాస రెండో సోమవారం పాత మణుగూరులోని శ్రీ నిలకంఠేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు పి రామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ఆలయ ధ్వజస్తంభం వద్ద, రావిచెట్టు, జమ్మిచెట్టు పరిసర ప్రాంతాల్లో మహిళలు భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపారాధనలు చేశారు. ఆలయ అర్చకులు పి రామచంద్రమూర్తి గోత్రనామాలతో శివలింగానికి భక్తులు వెంటతీసుకు వచ్చిన పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ నెల 5న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా కార్తీక మాసోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, ఆలయ కమిటీ వారు భక్తులకు అసౌకర్యం కలగకుండా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి రోజు తెల్లవారుజామున 4 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపం, 6:30 గంటలకు జ్వాల తోరణ మహోత్సవాలు నిర్వహిస్తారని ఆలయ నిర్వాహణాధికారి తెలిపారు. భక్తులు ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించగలరని ఆలయ కమిటీ, నిర్వాహకులు కోరారు.

## మండల స్థాయి రైతు సదస్సు ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట

కరీంనగర్, నవంబర్ 3 (భారతశక్తి ప్రతినిధి) :

రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకొని పంటల మార్పిడితో దిగుబడి పెంచుకోవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే



చింతకుంట విజయరామారావు సూచించారు. సోమవారం మండల స్థాయి రైతు సదస్సులను ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో రైతువేదిక ప్రాంగణంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే సదస్సును, ముందుగా కూనారం గ్రామంలో కోర మండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.వో వాటర్ ఫ్లాంట్ ను కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ డా.దండ రాజిరెడ్డి, కోరమాండల్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞన కేంద్రంలోని రైతు సదస్సులో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాజి రెడ్డి, సుబ్బా రెడ్డి, భాస్కర్ రెడ్డి గార్లతో కలిసి ప్రారంభించిచారు. స్టాళ్లల్లో ప్రదర్శించిన వరి ధాన్యం, పిండివంటలు, పంట పిచికారీ మందులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ జి.వి. సుబ్బారెడ్డి, కోరమాండల్ సీనియర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజవేన సదయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను అభినందించిన కలెక్టర్
## సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 3:

ప్రజావాణి దరఖాస్తులు చాలా శాఖలలో పెండింగ్లో ఉన్నాయని అట్టి పెండింగ్ శాఖల యొక్క జాబితాను ప్రజావాణి గ్రూపులో చేర్చడం జరుగుతుందని, అక్టోబర్ నెలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు తక్కువగా ఉన్నాయని, అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను



పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు చాలా శాఖలలో పెండింగ్ లో ఉన్నాయని, అట్టి శాఖల యొక్క వివరాలను ప్రజావాణి గ్రూపులో చేర్చడం జరుగుతుందని, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, చాలా శాఖలలో అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయటం లేదని , అక్టోబర్ లో క్షేత్రస్థాయి పర్యటన జరిపిన వివరాల రిపోర్టు సమర్పించాలని అన్నారు. హుజూర్నగర్ లో అక్టోబర్ 25న జరిగిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన జిల్లా అధికారులకు పేరు పేరున అభినందనలు తెలుపుతున్నానని జిల్లా అధికారుల కృషి ఫలితంగానే జాబ్ మేళా విజయ వంతమైనదని మెగా జాబ్ మేళా విజయవంతంలో డి ఆర్ డి ఏ, ఇండస్ట్రీస్, ఆర్డీవో హుజూర్నగర్, ఆర్డిఓ కోదాడ, హుజుర్నగర్ మున్సిపాలిటీ, ఫైర్ శాఖ, జిల్లా ఆడిట్, మత్స్యశాఖ, ఫారెస్ట్, డిటిడిఓ, ఎంప్లాయిమెంట్ శాఖలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డిఆర్డిఏ పిడి వివి అప్పారావుకు, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ కు, షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 19 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 4, డి పి ఓ కి 2, మిగిలిన 42 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 67 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి పి ఒ యాదగిరి, డి ఇ ఓ అశోక్, సంక్షేమ అధికారులు నరసింహారావు, శంకర్, శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం
## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి వాకిటి శ్రీహరి.

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 03 (భారత శక్తి): రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల్లో చేప పిల్లల విడుదల పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక



శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. మత్స్య శాఖపై రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల, సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ వరకు చేప పిల్లల విడుదల కార్యక్రమం పూర్తి చేస్తామని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల అధికారి కిశోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ ఏర్పాట్లపై శ్రీ మాధవానంద స్వామి తో జగ్గారెడ్డి చర్చలు



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 3 :రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి సరస్వతి ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సోమవారం రాంనగర్ రామ్ మందిర్లో కలిశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆశ్రమంలో కొనసాగుతున్న ఏర్పాట్లను గురించి చర్చించారు. ఆశ్రమంలో అన్ని రకాల వసతులను సమకూర్చే విధంగా నిర్మించాలని జగ్గారెడ్డి కమిటీ సభ్యులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మాధవ నంద సరస్వతి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ తో పాజి అనంత కిషన్,పవన్ పంతులు కూనా సంతోష్, కిరణ్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు క్యారెక్టర్ ను బదనం చేసేందుకే కుట్ర.!

## -నా వెట్రుక కూడా పీకలేరు- మాజీ ఎమ్మెల్యే రేగా
## -డీఎంఎఫ్ వందల కోట్ల నిధులు ఎక్కడని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా.!
## -జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో దాడులు
## -నా దగ్గర బిల్డింగ్ డాక్యుమెంట్లు అన్ని ఉన్నాయి-రేగా



మణుగూరు, నవంబర్ 03 (భారతశక్తి): రేగా కాంతారావు క్యారెక్టర్ ను బదనం చేయాలని ఏదో ఒక న్యూసెన్స్ చేసి లాభం పొందాలనే ఉద్దేశ్యంతో బురద జల్లుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. సోమవారం గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అశ్వాపురం మండలంలో చిన్న గురువు పర్యటనకు వచ్చినప్పుడు జరిగిన గొడవను అది నేనే చేయించానని న్యూసెన్స్ చేశారన్నారు. నా క్యారెక్టర్ ను బదనం చేసి లబ్ది పొందాలని చూస్తున్నారని ఆక్షేపించారు. దాని వలన రేగా కాంతారావు వెట్రుక కూడా పికలేరని విమర్శించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భౌతికంగా దాడులు చేయడం మా సంస్కృతి కాదని చెప్పడం నాలుక తాటిమట్ట అని ఎద్దేవాచేశారు. రేగా కాంతారావు, పోశం నరసింహారావు, కుర్రి నాగేశ్వరరావులు కనబడితే హత్యప్రయత్నం చేసేందుకే మీరు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారని ఆరోపించారు. ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని, బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా మా నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల రక్తం మరుగుతోంది. దొంగ కాగితాలు సృష్టించి మా పార్టీ కార్యాలయంపై దాడులు చేస్తారా.. అని ప్రశ్నించారు. దమ్ముంటే కొత్త కార్యాలయం నిర్మాణం చేసుకోవాలని సవాల్ విసిరారు. జిల్లాకు సంబంధించిన డిఎంఎఫ్ నిధులు ఎక్కడని ప్రశ్నిస్తే కార్యాలయంపై దాడి చేసి నా పై హత్య ప్రయత్నం చేస్తారా.. అని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై లీగల్ గా వెళ్తాం.. పోలీస్, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందన్నారు. దాడులకు దిగి కక్ష సాధింపు మాకు అవసరం లేదన్నారు. ఈ సంఘటనపై కాలమే నిర్ణయిస్తుందన్నారు. దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసిన భయపడేది లేదన్నారు. మీ దగ్గర డాక్యుమెంట్లు ఉంటే పాయం వెంకటేశ్వర్లు పిలిచిన, వారి హోమ్ గార్డులు పిలిచిన వారి జిల్లా అధ్యక్షుడు పిలిచిన ఆధారాలు చూపెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మీవీ నకిలీ డాక్యుమెంట్లు కాబట్టే అధికార మదంతో భయపట్టి లాక్కోవాలని చూస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుని మాపై దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. కేసీఆర్ పాలన లో ఏటిఎమ్ లా నిధులు తీసుకువచ్చానన్నారు. కాంగ్రెస్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా మార్చారని ఆరోపించారు. రహదారులు గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతుంటే చలనం లేకుండా మొద్దునిద్రలో ప్రజా ప్రతినిధులు ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ఇసుక క్వారీలపై ఉన్న శ్రద్ధ రహదారులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. సంపాదనే లక్ష్యంగా రాష్ట్రాన్ని దోచుకునేందు మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, వట్టం రాంబాబు, సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, అడపా అప్పారావు, ఎస్సి సెల్ అధ్యక్షులు సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 3( భారత శక్తి): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయనికే స్థలం దానం చేశాం. స్థలదాత హరిబాబు

## -నాడు హస్తం గుర్తుపై గెలిచి బిఆర్ఎస్ కు అమ్ముడుపోయారు.
## -కార్యకర్తల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టిన ద్రోహి
## -మాజీ ఎమ్మెల్యే రేగా కంటే ఊసరవెల్లి నయ్యం- ఎమ్మెల్యే పాయం
## -కార్యకర్తల రక్తపు బొట్టుతో కట్టిన నిర్మాణమే ఇందిరమ్మ భవనం
## -రేగాపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, నవంబర్ 03 (భారతశక్తి): 1985-87 సంవత్సరంలో కాంగ్రెస్ కార్యాలయనికే స్థలం కేటాయించారని స్థలదాత కీర్తిశేషులు పిల్లారిశెట్టి సత్యనారాయణ తనయుడు హరిబాబు మీడియాకు స్పష్టంగా తెలిపారు. సోమవారం (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ప్రజా భవన్ ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసి అధ్యక్షులు, ఫారెస్టు డవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్యలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ 1987లో ఆ స్థలాన్ని రామాచారి అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చారన్నారు. ఇందిరమ్మ భవనం నిర్మాణం కోసం 2009లో భూమి పూజ చేసి 2010 లోపు భవనం పూర్తి చేయడం జరిగిందన్నారు. 2011-2019 వరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పేరు మీద ఉన్న ఇంటి పన్ను, కరెంట్ మీటర్ బిల్లులు చెల్లించినట్లు రికార్డుల్లో ఉందని తెలిపారు. రెడీమేడ్ గా వచ్చిన రేగా కాంతారావు కు పినపాక నియోజకవర్గం దిక్కులు కూడా తెలియని స్థితిలో దివంగత నేత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఫామ్ తీసుకొని కార్యకర్తల కష్టంతో గెలిచారని గుర్తు చేశారు. అప్పటి నుండే ధనార్జనే ధ్యేయంగా వ్యక్తి గత స్వలాభాల కోసం పార్టీ ఫిర్యాయింపులు చేసేందుకు బేరసారాలు సాగించారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు పడిన కష్టాన్ని, ఆత్మాభిమానాన్ని కేసీఆర్ కు తాకట్టు పెట్టాడని విమర్శించారు. మొదటి నుండి కోట్లు సంపాదనే లక్ష్యంగా ఊసరవెల్లిలా రంగులు మార్చారని ఎద్దేవాచేశారు. 2018 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ టికెట్ పై గెలిచి వెంటనే బిఆర్ఎస్ కు అమ్ముడుపోయారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు పోలీసు ప్రొటెక్షన్ తో ఇందిరమ్మ భవనంను స్వాధీనం చేసుకొని గులాబీ రంగులు వేయించి తెలంగాణ భవన్ గా మార్చారని గుర్తుచేశారు.

**కార్యకర్తల కష్టమే ఇందిరమ్మ భవనం**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెమటోడ్చి రక్తపు చుక్కలతో ఇటుక



ఇటుక పేర్చి ఇందిరమ్మ భవనం నిర్మాణం చేశారని ఎమ్మెల్యే పాయం అన్నారు. అప్పటి ఎమ్మెల్యే రేగా హస్తం గుర్తుపై గెలిచి పార్టీ మారడమే కాకుండా ఇందిరమ్మ భవనం ను కూడా అక్రమంగా కబ్జా చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రేగా అధికార దాహంతో రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిపాలు త్రాగి రొమ్మును గుద్దిన చందంగా మోసం చేశారని మండిపడ్డారు.

**కార్యకర్తలు తెలంగాణ భవన్ ను హస్త గతం చేసుకోవడం నబబవే**

కాంగ్రెస్ కార్యకర్తలు రక్తపు చుక్కతో నిర్మించుకున్న ఇందిరమ్మ భవనంను హస్తగతం చేసుకోవడం న్యాయమేనని ఎమ్మెల్యే పాయం, పొదెం వీరయ్య అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా అధీనంలో ఉన్న ఇందిరమ్మ భవనంను స్వాధీనం చేసుకున్న కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే పాయం, పొదెం వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల కడుపు మంట మీకు ట్రిజర్ మాత్రమే చూపించారని ఈ సందర్భంగా పొదెం వీరయ్య, ఎమ్మెల్యే పాయం హెచ్చరించారు. మీరు చేసిన అక్రమాలకు నియోజకవర్గ ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పి ఇంటికి పంపించారన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోక పోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి కాలగర్భంలో కలిసిపోతావని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా లీగల్ అడ్వైజర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహ్మద్ ఖాన్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కె నాగేశ్వరరావు, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

%

# గోరక్ష ఆధ్వర్యంలో వైభవంగా గోమాత పూజోత్సవం

కరీంనగర్, నవంబర్ 3(భారతశక్తి ప్రతినిధి):సాయినగర్‌లో సోమవారం గోరక్ష విభాగం ఆధ్వర్యంలో వైభవంగా గోమాత పూజోత్సవం నిర్వహించారు. భక్తి, భావభరిత వాతావరణంలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోమాత విశిష్టత, మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా, జీవనాధారమైన దైవరూపిణిగా పూజింపబడుతున్నదని పేర్కొన్నారు. గోమాత సంరక్షణ మన ప్రతివారి ధర్మమని, ప్రతి ఇంటిలో గోసేవా భావం నింపే ప్రయత్నం కొనసాగిస్తామని కాలనివాసులకు త్రియజేశారు. గోమాత పాలు, పంచగవ్యాలు మానవ శరీర ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక శ్రేయస్సుకూ ఎంతో మేలుచేస్తాయని తెలిపారు. గోరక్షణ సనాతన ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. అలాగే పూర్వ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంచాలక్ బూర్ల దక్షిణామూర్తి గోమాత పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోరక్ష ప్రాంత టోలి



సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ రాజు, కాలనీవాసులు పాల్గొని విజయవంతం చేశారు.

# బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 3 (భారత శక్తి) : తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకుంటాం: జిల్లా కలెక్టర్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్3:

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రెస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు, బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రెస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారు టీఎన్జీవో, టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా



కలెక్టర్ గారు ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రెస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావుసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి,ఎం పి ఓ ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలి : తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 03: సోమవారం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, బీడీ కార్మికులు ఎదుర్కుంటున్న తక్షణ సమస్యపై, కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేసి ఏఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్. సిద్దిరాములు మాట్లాడుతూ,



బీడీ పరిశ్రమలో 2010 సంవత్సరంలో 33 రోజులపాటు సమ్మె చేసి సాధించుకున్న జి.ఓ.నెబంర్ 41 ప్రకారం బీడీ కార్మికులకు వేతనాలు, కరువు భత్యం చెల్లించాలని,వెయ్యి బీడీలకు 800/-కూలీ ఇవ్వాలని, బీడీ కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ ఇవ్వాలని, బీడీ పరిశ్రమపై జి,యస్,టీ,కోఫ్టా చట్టం రద్దు చేయాలని, బీడీ కార్మికులందరికి, తెంగాణా రాష్ట్ర ప్రభుత్వం, ఎలాంటి షరతు లేకుండా, 4016/-రూ,ల జీవన భృతి,కేంద్ర ప్రభుత్వం 6000/-ల,జీవన భృతి ఇవ్వాలని, రిట్టైర్మెంట్ పెన్షన్, కేంద్రం ప్రభుత్వం,9000,రూలు ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వెయ్యి బీడీలకు నాణ్యమైన ఆకు ఇచ్చి 26 రోజులకు పని ఇచ్చి, ప్రతి నెల మొదటి వారంలో బట్వాడాలు వేతనాలు జీతాలు ఇవ్వాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో కోంత బీడి యాజమాన్యాలు విచ్చలవిడిగా వర్ది బీడీ తాయారు చేస్తున్న వర్ది బీడీ వ్యాపారులు, బీడీ కార్మికులకు తక్కువ కూలి ఇస్తున్నారు. ఇటు కార్మికులను ,అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. మరోవైపు కొన్ని బీడీ యాజమాన్యాలు పియప్ కార్మికులతో వర్ది బీడీ చేయిస్తున్నారు. మరికొన్ని బీడీ కంపనీ లు దేశాయి, టేలిఫోన్ చారు బాయి, ఎమ్ఎస్ లాంగర్ ఠాకూర్ సాదేకర్ తదితర బీడీ కంపనీ యాజమాన్యాల వారు జిఓ, ప్రకారం కార్మిక సంఘాలతో చేసుకొన్న వేతన ఒప్పందాన్ని తుంగలో తొక్కి, బీడీ కార్మికుల కు, వెయ్యి బీడీ లకు రూ.3 ల నుండి11.ల వరకు తక్కువ కూళీలు(వేతనాలు) ఇస్తున్నారు.చారు బాయి బీడీ కంపెనీ బీడీ కార్మికులకు తినుబండారాలను, నిత్యావసర వస్తువులను బలవంతంగా కురుకురే ప్యాకేట్లు, బాస్మతి బియ్యం,పసుపు పోడి ,అప్పడాలు, తదితర వస్తువులు కొంటేనే కార్మికులకు అకు తంబాకు వేస్తున్నారు. కార్మికులు పొద్దంత కష్టపడి పనిచేస్తే వీరికి కూలి నుండి కోనవల్సిందే, లేదు అంటే పని బంద్ అంటున్నారు కొంతమంది యాజమాన్యం వారు, బీడీ కార్మికులకు ప్యాకర్లకు,బట్టి, చటన్, నేలసరి ఉద్యోగులకు, ఇ,యస్,ఐ,కట్ అవుతుంది, కాని ఇ,యస్,ఐ,నుండి ఎలాంటీ సదుపాయం అందడం లేదు, ప్రతి జిల్లా కేంద్రంలో ఇ,యస్,ఐ, దవాఖాణ ఉండాలి, వారికి వైద్య సేవలు అందించాలి,ఈ సమస్యలను పరిష్కారం చేయాల్సిందిగా లేని ఎడల ఆందోళన తీవ్రం చేస్తామని ప్రకటించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, రాష్ట్ర నాయకులు, డి. పోశట్టి, బాల్ కిషన్, గంగమణీ,లక్ష్మి రాద, గంగాశంకర్, బిడి యస్, ఎప్,రాష్ట్ర అధ్యక్షులు, వడ్ల సాయి కృష్ణ, జిల్లా నాయకులు, చౌకి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వాసుపత్రిని హుజురాబాద్ కు తరలించాలి:

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, నవంబర్ 3(భారతశక్తి ప్రతినిధి):

హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక చొరవతో తగిన చర్యలు చేపట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.

సోమవారం హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని బిజెపి నాయకులతో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నీ బిజెపి ఆధ్వర్యంలో సందర్శించిన సమయంలో ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసకెల్లారని దానికి సానుకూలంగా స్పందించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి హుజురాబాద్ బిజెపి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా హుజురాబాద్ ప్రభుత్వ



ఆసుపత్రి ఇక్కడి ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ముఖ్యమైందని, అలాంటి ఆసుపత్రి అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రస్తుతం మెడికల్ కళాశాలకు కేటాయించినందున, అక్కడి ఆసుపత్రిని హుజురాబాద్ కు తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తరలిస్తే హుజురాబాద్ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హుజురాబాద్ మీదుగా వెళుతున్న నేషనల్ హైవే ప్రయాణికులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని పేద మధ్యతరగతి ప్రజల ను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సేవలు అందించడానికి, రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నీ హుజురాబాద్ కు తరలించే విషయంలో కూడా ఆలోచన చేసి, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర, సబ్బని రమేష్, యాళ్ల సంజీవ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొండాల్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, మహిళ మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక, పల్లె వీరయ్య, తాళ్లపల్లి దేవేంద్ర , తాళ్లపల్లి హరీష్, తూర్పాటి రాజశకర్, పర్థం విజయ్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి:

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, నవంబర్ 3(భారతశక్తి ప్రతినిధి):ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, అశ్విని తానాజీ వాకడే, నగర కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజావానికి మొత్తం 369 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్ళు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు.తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి:

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### –జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

వైయస్సార్ కడప జిల్లా, నవంబర్ 3(భారత శక్తి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్లోని సభ భవన్ నందు .. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అందించాలన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో పీజీఆర్ఎస్ పెండింగ్ అర్జీల పై సమీక్ష చేశారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు1) కొండాపురం మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగలక్ష్మి అని నేను అంబేద్కర్ గురుకుల పాఠశాలసూపర్వైజర్ గా పని చేస్తున్నానని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారని,నాకు ఎంఏబీఈడీ క్వాలిఫికేషన్ ఉన్నందున ఏదైనా కాంట్రాక్ట్ ప్రాధిపథకన టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.

2) చిమ్మామియా పేటలోని అబ్దుల్ రౌఫ్ ఐడియల్ గ్లోబల్ స్కూల్ నందు మా ఇద్దరి కూతుర్లను చేర్పించామని కొన్ని అనివార్య కారణాలవల్ల స్కూలు మార్చడం జరిగిందని కానీ వారు టీసీ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని, డీఈవో చెప్పిన టీసీ ఇవ్వడంలేదని, మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీసీ ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,జడ్పీ సీఈఓ ఓబులమ్మ, మెప్మా పీడీ కిరణ్ కుమార్,డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా "ప్రెస్ క్లబ్" భవనాలు నిర్మించాలి.

### –నవంబర్ రెండవ వారంలో...నిరాహార దీక్ష

### –సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి ప్రారంభం

### –తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు- కందుకూరి యాదగిరి



సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 3:రాష్ట్రవ్యాప్తంగా "ప్రెస్ క్లబ్" భవనాలు నిర్మించాలని కోరుతూ నవంబర్ రెండవ వారంలో అన్ని జిల్లా కేంద్రాలలో...నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి సోమవారం ఒక ప్రత్యేక ప్రకటన లో తెలిపారు.అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి సమాచారం అందజేస్తున్న... జర్నలిస్టులకు రాష్ట్రంలో నిలువనీడ లేకుండా పోతుందని జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించే నాధుడు కరువయ్యాడని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడానికి ప్రధానంగా జర్నలిస్టుల సంఘాలలో ఐక్యమత్యం లేకపోవడం ఒక కారణం అని చెప్పారు.కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భవనాలు నిర్మించడానికి ముందుకు వచ్చినప్పటికీ తమది అంటే తమదే సాగాలని దౌర్భాగ్యమైన ఆలోచన చేస్తున్న యూనియన్ల నాయకుల విధానంతో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముందుకు వచ్చిన వారు సైతం వారి ఆలోచనను విరమించుకునేలా జర్నలిస్టు సంఘాలలో కొంతమంది చేయడం విచారకరమని తెలిపారు.ఇకనైనా అన్ని యూనియన్ల సంఘాల నాయకులు ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తమలో ఎటువంటి ఇగో ఫీలింగ్స్ ఉన్న పక్కనపెట్టి భవిష్యత్తు రాబోయే తరానికి ఒక చక్కటి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు.నవంబర్ రెండో వారంలో సూర్యాపేట నుండి ప్రారంభించబోయే నిరాహార దీక్ష కార్యక్రమానికి అన్ని యూనియన్ల,ప్రజాసంఘాల, పార్టీల,కుల సంఘాల మద్దతును తీసుకుంటామని యాదగిరి తెలిపారు.

# "కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు"

### "పరువు పోతుందని చెప్పుకోని బాధితులేందరో"

### "చరవాణి సాక్షిగా జరుగుతున్న మోసాలు,మోసపోతున్న సామాన్యులు"

### "అవగాహన లేక కొందరు... దురాశకు పోయి మరికొందరు"

ప్రజలకు ఎంతగా అవగాహన కల్పించినాకుడా అత్యాశకు పోయి కొందరు,అవగాహన లేక కొందరు,నిజమని భ్రమపడి మరికొందరు సైబర్ వలలో చిక్కి కూడ బెట్టుకున్న సొమ్మును పొగుట్టు కుంటున్నారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త విధాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు.ఒక్క 2024 సంవత్సరంలోనే వేల కోట్ల రూపాయలు వారికి చిక్కగా , తిరిగి రాబట్టినవి కొన్ని మాత్రమే.హలో సార్ మా కంపెనీలో పెట్టుబడి పెట్టండి, మీ డబ్బులు రెట్టింపు అవుతాయి, మాలక్కి డ్రా లో మీరు కోటి రూపాయలు గెలుచుకున్నారు,కానీ కొంచెం టాక్స్ కట్టాలి డబ్బులు పంపించండి, మీ లక్కీ ప్రైజ్ మనీని మీకు పంపిస్తాం ఛార్జీలు మీరు భరించాలి కొంత రుసుము పంపండి,మీ నంబర్ నుండి టెర్రరిస్టులకు నగదు బదిలీ జరిగింది....ఇలాంటి మాటలు నిజమని నమ్మి నేరగాళ్ల వలలో చిక్కి ఉన్నది పోగొట్టుకుని బంధువులకు మిత్రులకు చెప్పలేక అప్పుల ఉబిలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అయిన వారు కొందరైతే....... ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు.మీరు ఫలానా కంపెనీలో లక్కీ కస్టమర్ హైదరాబాద్ పట్టణంలో విల్లా గేలుసుకున్నారు పదిశాతం చెల్లిస్తే, మా కంపెనీ ప్రతినిధి వచ్చి మీకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారు అనగానే ఎగిరి గంతేసి ఛార్జీలు చెల్లించి చివరకు మోసపోయామని లబోదిబో అన్నవారు ఆలోచించాలి...ఉచితాలు ఎలా వస్తాయని లేదా మనకెందుకు ఇస్తారని ఒక్క క్షణం ఆలోచిస్తే కష్టార్జితం మిగిలేదికద. ఇలా అంతర్జాలం వేదికగా ఎన్నో రకాల అక్రమాలకు అడ్డగా మారుతున్న సైబర్ మోసలు నగరాలనుంచి పల్లెల వరకు చేరాయి. ఇటీవల అనేక అంతర్జాల మోసాలు పల్లెల్లో కూడా బయట పడుతున్నాయి. పరువు పోతుందనే భయంతో బాధితులు బయట పడడంలేదు మరియు పిర్యాదులు చెయ్యడం లేదు.దీనవల్ల మరికొందరు మోసపోతున్నారు.ఇలా గత కొన్ని సంవత్సరాలుగా మోసాలు జరుగుచున్న, అవగాహన లేని వ్యక్తులు నష్టపోతునే ఉన్నారు.అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి ప్రేమగా మాట్లాడి మా కంపెనీలో పెట్టుబడి పెట్టుమని కోరడంతో కొందరు దురాషకు వెళ్లి, అడిగిందే తడవుగా ఆ వ్యక్తి చెప్పిన అకౌంట్ కు డబ్బులు పంపించడం,మొదట కొంత లాభం రావడంతో నమ్మి, అప్పు తెచ్చి, మోసగాడు చెప్పిన అకౌంట్ కు డబ్బులు పంపిస్తు లాభం ఆశతో నష్టపోయి మోసగాడి బెదిరింపులకు భయపడి ఆత్మహత్య చేసుకున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.డబ్బులు పంపించి ఆర్థికంగా నష్టపోయి, ఎంతో శ్రమించి సంపాదించిన ఆస్తిని సైతం పోగొట్టుకుని రోడ్డున పడ్డ కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.ఉద్యోగులు, విద్యార్థులే కాకుండారాజకీయ నాయకులు కూడా సైబర్ మోసం నుండి తప్పించుకోలేక పోతున్నారు. తక్కువ రోజుల్లో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మి ఇన్వెస్ట్ చేసి మోసపోయిన సంఘటనలు, లక్కీ డ్రా వచ్చిందంటూ మెసేజ్ రావడంతో వాటిని నమ్మి కరీంనగర్, నిజామాబాదు హైదరాబాద్ పట్టణాలకు వెళ్లి మరో 50 వేల చొప్పున కట్టి ఆ కంపెనీ బోర్డు తిప్పడంతో భారీగా నష్టపోయిన సంఘటనలు కూడ అనేకం చోటుచేసు కున్నాయి. అంతర్జాల మోసాలకు అంతే లేకుండా పోయింది.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన సోషల్ నెట్వర్క్ లో ఒకటి ఫేస్ బుక్.సైబర్ నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా కూడా ఫేస్బుక్ నిలుస్తోంది. ఫేస్బుక్ను అడ్డం పెట్టుకుని చేసే నేరాలలో అకౌంట్లను హ్యాక్ చేయడం, డబ్బును డిమాండ్ చేయడం, వివరాలను దొంగిలించడం, భావోద్వేగాలతో ఆడుకోవడం, షాపింగ్ మోసం, ఫేక్ ఫ్రెండ్ రిక్వెస్టు,అత్యవసరంగా డబ్బులు అవసరం అనే వాటితో మోసాలు వంటివెన్నో జరుగుచున్నాయి.ఈ రోజుల్లో సోషల్ నెట్వర్క్ ద్వారా భారీ సంఖ్యలో వ్యక్తులు కనెక్ట్ అయిఉండడం గమనించిన సైబర్ నేరగాళ్లు అందినకాడికి దొచుకుందాం అనే రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఫేస్బుక్ హ్యాకింగ్, నకిలీ ప్రొఫైల్ సృష్టించి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి వివిధ కారణాలతో వేర్వేరు వ్యక్తులను సంప్రదించి, డబ్బు సంపాదించడానికి ప్రయత్నిస్తారు. ప్రొఫైల్ యజమాని ఈ విషయాన్ని తెలుసుకొని, ఈ వార్తను అందరికీ తెలియజేసే వరకు అతని ప్రొఫైల్ హైజాక్ అయ్యిందని తెలియదు. దీంతో ఫేస్బుక్ ఖాతాకు చెందిన తమ స్నేహితుడి నుండి రిక్వెస్ట్ వచ్చిందని మిగతావారు నమ్ముతారు. ఇది ఫేస్బుక్ చీటింగ్ స్కామ్ కు సంబంధించిన కేసు అని ఆలస్యంగా తెలుసుకుంటారు.ఇలా కొంతమంది డబ్బు పోగొట్టుకున్న వారు కూడా ఉన్నారు.సోషల్ మీడియా లో జరిగే ఆర్థిక మోసలకు అడ్డు కట్టపడడం లేదని, మనదేశంలో సైబర్ నేరాలకు శిక్షలు కఠినంగా లేకపోవడంతో సైబర్ నేరాలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని,సైబర్ క్రైమ్ చట్టాలలో మార్పు, తీసుకువచ్చి మరింత అధునిత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం, పోలీసులు శాఖ ప్రత్యేక నిఘవిభాగలు ఏర్పాటు చేయడం, ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించడం వల్ల ఇలాంటి మోసాలను కట్టడి చెయ్యవచ్చునీ గ్రహించాలి. పండుగలు,ప్రత్యేక రోజులు, నూతన సంవత్సర ఆఫర్ ల పేరుతో జరుగుచున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

గడప రఘుపతిరావు

9963499282

# ప్రజావాణి కి 111 దరఖాస్తులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి :

## అదనపు కలెక్టర్లు విక్టర్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 03: కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు.అర్జీల స్వీకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ , ఏఓ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తూ తక్షణవే పరిష్కరించాలని ఆన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తహసిల్దార్లు, శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పెండింగ్ లో ఉన్న ఆయాశాఖలకు సంబంధించి ప్రజావాణి దరఖాస్తులపై ఆరా తీస్తూ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.



# ఎటువంటి మార్పు లేదు

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి, విడుదల తేదీపై క్లారిటీ తీసుకోవడంతో ఈ సినిమా రిలీజ్ డేట్‌పై వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు.సినిమా రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని, నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్‌లో భాగంగా వీఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'కేజీఎఫ్' వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తున్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది. దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.

# 'లాయి లాయి లాయిలే..'

దీక్షిత్ శెట్టి, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈనెల 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సినిమా నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు మేకర్స్.



ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..' అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్‌గా లవర్స్‌తో పాటు మ్యూజిక్ లవర్స్‌కూ గుర్తుండిపోతుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి సినిమాటోగ్రఫీ %-% కృష్ణన్ వసంత్, సంగీతం %-% హేషమ్ అబ్దుల్ వాహబ్, ప్రొడక్షన్ డిజైన్ %-% ఎస్ రామకృష్ణ, మౌనిక నిగోత్రి.




# శక్తివంతమైన 'మహాకాళి'

దర్శకుడు, నిర్మాత ప్రసాంత్ వర్మ, ఆర్‌కేడీ స్టూడియోస్‌తో కలసి నిర్మిస్తున్న చిత్రం 'మహాకాళి'. ఈ సినిమా నుంచి లీడ్ ఫేస్‌ను మేకర్స్ పరిచయం చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో భూమి శెట్టి ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా ఇప్పటికే 50%కి పైగా షూట్ పూర్తి చేసుకుంది.

హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్స్‌పై ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. సాధారణంగా నాన్-స్టార్ సినిమాలకు ఇంత భారీ బడ్జెట్ వెచ్చించేందుకు ప్రొడ్యూసర్లు వెనుకాడుతారు. కానీ 'మహాకాళి' టీమ్ మాత్రం ఈ సాహసాన్ని చేసి చూపింది. పలువురు ఏ లిస్టు నటీమణులు సూపర్ హీరో పాత్రను పోషించడానికి ఆసక్తిని వ్యక్తం చేసినప్పటికీ, కథ సారాన్ని నిజంగా ప్రతిబింబం చగల కొత్త ముఖం కావాలనే నిశ్చయంతో ఆ పాత్రకు సరిపడే డార్క్ స్కిన్ టోన్, వ్యక్తి త్వం, అన్నిరకాలుగా పర్ఫెక్ట్‌గా సూట్ అయ్యే భూమి శెట్టిని ఎంపిక చేశారు. ఆర్‌కే దుగ్గల్, రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రశాంత్ వర్మ కాన్సెప్ట్, పూజ కొల్లూరు దర్శకత్వం కలసి గ్రేట్ విజువల్ వండర్‌ను అందించ బోతున్నాయి.

# 'ఛాంపియన్' లక్ష్యం ఏంటి?



హీరో రోషన్ నటిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. ప్రదీప్ అద్వైతం దర్శకుడు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ , కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌ని విడుదల చేసిన మేకర్స్ తాజాగా టీజర్‌ని రిలీజ్ చేశారు. 'స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ మైఖేల్ సీ.విలియమ్స్. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి మరిన్ని సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ.. అన్నీ ఒకేసారి ఎదురు చూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ లుక్, హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా నేచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. అనస్వర రాజన్ అందంగా కనిపిం చింది. ఇద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ అన్నీ ఎలిమెంట్స్ లో అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టు కున్నాడు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీ-ఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్ ఫుల్ విజువల్ క్యాప్చర్ చేశారు. మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్టింగ్ ఎడ్జ్ ఎడిటింగ్‌తో పేస్‌ను మెయింటైన్ చేశారు. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది' అని చిత్రయూనిట్ తెలిపింది.

# మహేశ్‌ను ఏనాడూ అడగలేదు: సుధీర్‌బాబు స్పీచ్



హైదరాబాద్: సినిమాలకు రికమెండ్ చేయాలని నటుడు, తన బావ మహేశ్‌బాబును ఎప్పుడూ అడగలేదని సుధీర్‌బాబు ) అన్నారు. అందరిలాగే తానూ ఆడిషన్స్ ఇచ్చానని చెప్పారు. శనివారం రాత్రి నిర్వహించిన 'జటాధర' ప్రీ రిలీజ్ ఈవెంట్ )లో మాట్లాడారు. "సుధీర్ బాబు అంటే ఎవరు? అని నన్ను నేను ప్రశ్నించుకునేవాడిని. మీరు అనుకున్నట్లే నేను కృష్ణకు అల్లుడు, మహేశ్‌బాబుకు బావ. అలా ఉండడం గర్వకారణం. ఓ బాధ్యత. నటుడిని కావాలన్న కోరికను ఒకానొక సమయంలో అణచివేయాలనుకున్నా. కానీ, ఆగిపోలేదు. సినిమాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టా. ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగా. ఆడిషన్స్ ఇచ్చేవాడిని. ఏ ఆఫీసుకు వెళ్లినా ముందు నాతో బాగానే మాట్లాడి, కాఫీ ఇచ్చి తర్వాత నో చెప్పేవారు. కృష్ణానగర్‌లో కష్టాలు నాకు తెలియకపోవచ్చు గానీ ఫిల్మ్‌నగర్‌లో బాధలు తెలుసు. బస్సులో ప్రయాణిస్తూ అవకాశాల కోసం తిరగడం తెలియకపోవచ్చు గానీ కారులో కూర్చొని బాధపడటం తెలుసు. ఇది నేను సింపతీ కోసం చెప్పడం లేదు. సానుభూతి కోసమే అయితే నా తొలి సినిమా సమయంలోనే ఇదంతా చెప్పేవాడిని"

ఒక్క ఛాన్స్ చాలు అనుకున్నా కానీ..

"నన్ను అభిమానించే ఒక్కరి కోసమైనా కష్టపడి పని చేస్తా. ఒక్క సినిమా ఛాన్స్ వస్తే చాలు అనుకున్న నేను ఇప్పటికి 20 చిత్రాలు చేశా. అందులో హిట్స్ ఉన్నాయి, ఫ్లాప్స్ ఉన్నాయి. అన్నింటికీ బాధ్యుడిని నేనే. ఫస్ట్ మూవీలో వాయిస్ బాగోలేదన్నారు. ఆ ఫీడ్‌బ్యాక్‌తో రోజూ గంటపాటు వాయిస్ కల్చర్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నా. తర్వాత 'చొక్కా విప్పుతాడు. బాడీ చూపిస్తాడు' అనే కామెంట్లు వచ్చాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని 'సమ్మోహనం'లాంటి సినిమా చేశా. అప్పుడు సాఫ్ట్ సినిమాలకు సెట్ అవుతాడన్న మాటలు వినిపించాయి. అందుకే 'వి'లో నటించా. అర్బన్ బ్యాక్‌డ్రాప్ స్టోరీలే ఎంపిక చేసుకుంటున్నాడని అన్నారు. 'శ్రీదేవి సోడా సెంటర్'లాంటి మాస్ సినిమాలో నటించా. బాలీవుడ్‌కు వెళ్లా, విలన్‌గా చేశా. మన నిర్మాతలైనా కాఫీ ఇచ్చారు. బాలీవుడ్‌కు వెళితే అది కూడా దొరకదేమో అనుకున్నా. కానీ, బాగానే చూసుకున్నారు. హ్యాపీ"

ఎవరినీ అడగలేదు..

"నాకో పాత్రగానీ సినిమానిగానీ రికమెండ్ చేయమని మహేశ్‌ను ఎప్పుడూ అడగలేదు. ఏ నిర్మాతనూ ఒక్క రూపాయి కూడా ఎక్కువ అడగలేదు. ఏ దర్శకుడినీ ఈ ఫైట్ పెట్టండి, ఆ పాట పెట్టండి అని అడగలేదు. ఎందుకంటే అవకాశం విలువేంటో నాకు తెలుసు. 20 సినిమాలు చేయడానికి కారణం ఒకే ఒక్కడు.. కృష్ణగారి అల్లుడు. మహేశ్‌బాబు వాళ్ల బావ" అని పేర్కొన్నారు. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహించిన 'జటాధర'తో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా నవంబరు 7న తెలుగు, హిందీలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో దర్శకులు శైలేష్

# పని లేకపోతే జైల్లో ఉన్నట్టే.. సంతృప్తినిచ్చిన 'బైకర్': రాజశేఖర్



హైదరాబాద్: ఖాళీగా ఉండడం తనకు నచ్చదని ప్రముఖ నటుడు రాజశేఖర్ అన్నారు. వర్క్ లేకపోతే జైల్లో ఉన్నట్టే ఉంటుందని అభిప్రాయపడ్డారు. తాను కీలక పాత్ర పోషించిన 'బైకర్' ( గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడారు. "దర్శకుడు ఈ గ్లింప్స్‌ని నాకు ముందే చూపించి ఉంటే.. హీరో పాత్రనే అడిగేవాడిని. అంతా అయిపోయాక చూపించారు" అంటూ నవ్వులు పూయించారు.

నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. "ఓ సినిమా షూటింగ్ కోసం ఫారిన్ వెళ్లాం. మా ఫొటోగ్రాఫర్ రాకపోవడంతో అక్కడ ఫొటోగ్రాఫర్‌ను తీసుకున్నాం. ఆయన ఫొటోలు తీస్తూ.. 'ఎన్నేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు? తర్వాత ఏం చేయబోతున్నారు?' అని అడిగాడు. అప్పటికే నేను అంగీకరించిన కొన్ని ప్రాజెక్టుల గురించి చెప్పా. 'మీరు చాలా లక్కీ' అన్నాడు. ఎందుకని ప్రశ్నిస్తే.. మీ చేతి నిండా పని ఉంది అని సమాధానమిచ్చాడు. ఆ విషయాన్ని అప్పుడు నేను పెద్దగా పట్టించుకోలేదు. కానీ, తర్వాత అర్థమైంది. పని లేకపోతే నాకు జైల్లో ఉన్నట్టే ఉంటుంది. కరోనా టైమ్‌లో నాది నడవలేని పరిస్థితి. రెండు, మూడు నెలల్లో కోలుకున్నా. అయినా సరిపోదు కదా. వర్క్ కావాల్సిందే. హీరోగా దాదాపు వంద సినిమాలు చేశా. ఇకపై ఏ రోల్ వచ్చినా చేయాలని ఓరోజు ఫిక్స్ అయ్యా. ఆ క్రమంలోనే ఎంతోమంది దర్శకులు కథలు వినిపించారు. నాకు నచ్చకపోవడంతో వాటిని తిరస్కరించా. మంచి స్టోరీ రావట్లేదేంటన్న నిరుత్సాహంలో ఉన్నప్పుడు అభిలాష్ వచ్చారు. ఆయన చెప్పిన 'బైకర్' స్క్రిప్టు నచ్చింది. ఓ నటుడిగా రోజూ సెట్స్ నుంచి సంతృప్తితో ఇంటికి వెళ్లేవాడిని" అని పేర్కొన్నారు.

ఐబీఎస్‌తో బాధపడుతున్నా: రాజశేఖర్

"నేను ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్)తో ఎప్పటి నుంచో బాధపడుతున్నా. అందుకే ఈ ఈవెంట్‌లో స్పీచ్ ఇవ్వాలని అభిలాష్ చెప్పగానే ఇబ్బంది పడ్డా. వేడుకలో ఏదేదో మాట్లాడేస్తానేమో అనుకుంటూనే వచ్చా" అని సరదాగా అన్నారు.

ఫస్ట్ ఇండియన్ మోటార్ రేసింగ్ మూవీ 'బైకర్' అని శర్వానంద్ అన్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఛాలెంజ్ విసిరిందని, ఈ మూవీ తన కెరీర్‌ని మలుపు తిప్పుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శర్వానంద్ ) హీరోగా దర్శకుడు అభిలాష్ రెడ్డి తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. బైక్ రైడర్ల గురించి చాటిచెప్పే ఈ సినిమాలో మాళవికా నాయర్ హీరోయిన్. ఈ సినిమా డిసెంబరు 6న విడుదల కానుంది.

# హీరోలను మితిమీరి ఆరాధించడం సరైంది కాదు



'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం తర్వాత అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తదుపరి చిత్రంలో భాగంగా మరోసారి దర్శకుడు అధిక్ రవిచంద్రన్‌తో కలిసి పనిచేయనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అజిత్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.."ఈ ప్రాజెక్ట్ చిత్రీకరణను రెండు నెలల్లో ప్రారంభించనున్నారు. చిత్రబృందం వచ్చే ఏడాది జనవరిలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనని విడుదల చేస్తుంద"ని తెలిపారు. అలానే ఆయన ఇటీవల తమిళనాడులో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. దీనికి విజయ్ మాత్రమే కాదు.. అందరూ బాధ్యులేనన్నారు. "సమాజం సమష్టి బాధ్యతతో ఆలోచించాలి. ఎవరినీ తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. కానీ ఈ మధ్య భారీ సమావేశాల సామాజిక ధోరణి ఎక్కువయింది. ఇది ఆందోళనగా మారింది. దీనికి మనందరం కూడా బాధ్యులమే. అభిమానులు తమ అభిమానాన్ని వ్యక్తపరిచే విధానం కొన్నిసార్లు ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టిస్తోంది. మితిమీరిన హీరో ఆరాధన సమాజంలో, ఇండస్ట్రీపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తున్నాయి. దీనివల్ల నటులు నిజజీవితంలోనూ ఎన్నో సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. దీంతో చిత్రపరిశ్రమకి చెడ్డ పేరు వస్తుంది"అని పేర్కొన్నారు.

# ట్రెండ్ సెట్ చేసేందుకు పృథ్వీరాజ్ సుకుమారన్ రెడీ..



తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్ ). బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఫొటో రూపంలో నెట్టింట రౌండప్ చేస్తోంది.

ఈ చిత్రానికి జేక్స్‌బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ క్రేజీ కంపోజర్ ట్రెండ్ సెట్టింగ్ సాంగ్‌ను రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం విలాయత్ బుధ ప్రోమో సాంగ్ షూటింగ్‌ను కోచిలో షూట్ చేస్తున్నారు. త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్.


తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్.

2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేయగా.. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ తెరకెక్కుతోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది.ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు. అయితే ఓ స్మగ్లర్ కన్ను స్కూల్ టీచర్ పెంచుతున్న గంధపు చెట్లపై పడుతుంది. అయితే ఆ స్మగ్లర్ సదరు స్కూల్ టీచర్ దగ్గర చదువుకున్న మాజీ విద్యార్థి కావడం కథలో ట్విస్ట్. ఇద్దరి మధ్య ఘర్షణ కాస్తా ఊరికి.. అక్కడి నుండి మాఫియా కనెక్ట్ అయే క్రమంలో ఎలాంటి పరిణాలు

# బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీపై క్రేజీ అప్‌డేట్.

నటసింహ నందమూరి బాలకృష్ణ వయసు 60 దాటినా కూడా యాక్షన్ మోడ్‌లో దూసుకెళ్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన మరోసారి చాటుకుంటున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ భారీ విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2 సిద్ధమవుతుండగా, బాలయ్య %-% బోయపాటి కాంబినేషన్‌లో ఇది నాలుగో సినిమా కావడం విశేషం. ఈ సినిమా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే, బాలకృష్ణ తదుపరి ప్రాజెక్టు %చీదీఖ% 111 గురించి కొత్త అప్‌డేట్ వెలువడింది. వీర సింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించబోతున్నారు. వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.తాజాగా చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేస్తూ .. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది రేపు వెల్లడించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "రేపు మధ్యాహ్నం 12:01 గంటలకు చరిత్ర యుద్ధభూమి దాని రాణిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. సామ్రాజ్యం రేపు ఆమె గంభీరమైన రాకను చూస్తుంది" అని క్యాప్షన్ జోడించారు

# ఎన్నికల సేవలన్నీ ఒకే వేదికపైకి




* 'ఈసీఐ నెట్' పేరుతో ఈసీఐ అప్లికేషన్
* 40కి పైగా యాప్‌లను ఏకీకృతం
* మదర్ ఆఫ్ ఆల్ అప్లికేషన్ గా
* ఈసీఐ– నెట్ ( ఈసీఐ నెట్) కు ప్రత్యేక గుర్తింపు

హైదరాబాద్,నవంబర్ 03 (భారత శక్తి): దేశంలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, నిర్వహణ, ఫలితాల వెల్లడి, అభ్యర్థుల వివరాలు, ఓటర్ల నమోదు, సందేహాల నివృత్తి.. ఇలా ఎన్నికల సేవలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ఒకే చోట అందుబాటులో ఉండేలా సరికొత్త డిజిటల్ వేదిక ఈసీఐ- నెట్ ( ఈసీఐ నెట్) మొబైల్ అప్లికేషన్ ను ఇటీవలే భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది.ఇకపై ఎన్నికల సంఘానికి సంబంధించిన వేర్వేరు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం పౌరులకు తప్పినట్లైంది.

**40 యాప్‌లతో అనుసంధానం..**

ఎన్నికల సంఘం సమాచారం కోసం ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న 40 వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌ల అనుసంధానంతో 'ఈసీఐనెట్'ను ఈసీఐ రూపొందించింది. అఫిడవిట్ పోర్టల్, ఇండియా ఎ వెబ్, రిజల్ట్ వెబ్‌సైట్, ఎలక్షన్ (ఆర్కైవ్), ఈసీఐ స్వీప్, ఈసీఐ వెబ్‌సైట్, ఎలక్షన్ ట్రెండ్స్ , సీ విజిల్ పోర్టల్, ఈఎంఎస్, ఆర్టీఐ పోర్టల్, ఎన్కోర్, మీడియా వోచర్, సువిధ పోర్టల్, అబ్జర్వర్ పోర్టల్, ఎలక్షన్ ప్లానింగ్, ఐఈఎంఎస్, ఏరోనెట్ 2.0, ఓటర్స్ సర్వీస్ పోర్టల్, సర్వీస్ ఓటర్ పోర్టల్, ఈటీపీఎంబీఎస్, ఎస్జీఎస్పీ, ఎలక్టోరల్ సెర్చ్ వెబ్ సైట్లతో పాటు ఎరోనెట్ యాప్, బీఎల్‌వో యాప్, సీవిజల్, డిసైడర్, ఎన్‌కోర్ నోడల్, ఈఎస్ఎంఎస్, ఇన్వెస్టిగేటర్, కేవైసీ, మానిటర్, అబ్జర్వర్, సాక్ష్యం, సువిధ, ఓటర్ టర్నౌట్ తదితర అప్లికేషన్లన్నీ ఒకే గొడుగు కిందకు ఈసీఐ నెట్ మొబైల్ అప్లికేషన్ పేరుతో ఈసీఐ తెచ్చింది.ఎన్నికల సేవలకు సంబంధించిన 40కి పైగా యాప్‌లను ఏకీకృతం చేస్తూ ఈసీఐ 'ఈసీఐనెట్' అనే కొత్త డిజిటల్ వేదికను ప్రవేశపెట్టింది. ఇక నుంచి అన్ని సేవలు ఒకే చోట లభ్యం కానున్నాయి.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలతో ప్రారంభమైన ఈ అప్లికేషన్ సేవలు త్వరలోనే అన్ని రాష్ట్రాల్లో అందుబాటులోకి రానుంది. మదర్ ఆఫ్ ఆల్ అప్లికేషన్‌గా ఈసీఐ-నెట్ (ఈసీఐ నెట్) కు ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. ఎన్నికల వ్యవస్థలో మరింత పారదర్శకతను పెంపొందించేందుకు అప్లికేషన్

# నగర వ్యాప్తంగా ముమ్మరంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్ పనులు

– ఇప్పటి వరకూ వరకూ 19,659 గుంతలను పూడ్చివేత



హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి): గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, నగర పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది. రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్ లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.ఇప్పటి వరకూ నగరంలో మొత్తం 21,078 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 19,659 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 920 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 465 కవర్ రీప్లేస్‌మెంట్ లు, 14 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.



**జోన్ల వారీగా వివరాలు:**

ఎల్బీనగర్ జోన్‌లో 3,547, చార్మినార్ జోన్‌లో 2,846, ఖైరతాబాద్ జోన్‌లో 3,404, శేరిలింగంపల్లి జోన్‌లో 2,228, కూకట్‌పల్లి జోన్‌లో 2,942, సికింద్రాబాద్ జోన్‌లో 4,692 మొత్తం 19,659 గుంతలను పూడ్చడం జరిగింది.

# కూకట్‌పల్లికి నల్లచెరువు ఒక మణిహారం

* అభివృద్ధిని పరిశీలించిన హైడ్రా కమిషనర్
* హైడ్రా పనితీరును ప్రశంసించిన స్థానికులు

హైదరాబాద్,నవంబర్ 03 (భారత శక్తి): కూకట్‌పల్లికి నల్ల చెరువును మణిహారంగా హైడ్రా రూపుదిద్దింది. ఈ నెలాఖరుకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. చెరువును పూర్తి స్థాయిలో తవ్వి వర్షపు నీటితో నింపిన హైడ్రా.. ఆ పరిసరాలను అభివృద్ధి చేస్తోంది. ఈ అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదివారం పరిశీలించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఎక్కడా అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. సీసీ టీవీ కెమేరాలు ఏర్పాటు చేసి భద్రతను పటిష్టం చేయాలన్నారు. చిన్నారులు ఆడుకునేందుకు ప్లే ఏరియాలు ఒకటికి రెండు ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్దవాళ్లు సేద దీరేలా గజబోలు (విశ్రాంతి మందిరం) నిర్మించాలని..చెరువుకు నలువైపులా కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు.చెరువు చుట్టూ మెడిసినల్ ప్లాంట్స్ నాటాలని..ఇక్కడికి వస్తే ఆరోగ్యం అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ఇవన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

*** 6 నెలల్లో ఆహ్లాదంగా..**

ఒకప్పుడు ఎలా ఉండేది...నేడు ఎలా అభివృద్ధి చెందింది అనేది చూడాలనుకుంటే కూకట్‌పల్లి నల్లచెరువును సందర్శించాలని హైడ్రా నగర ప్రజలను ఆహ్వానిస్తోంది.ఆక్రమణలకు గురై నిర్మాణ వ్యర్థాలతో నిండి..మురికి కూపంగా మారిన చెరువు సరికొత్త జలాశయంగా కనిపిస్తోంది. కూకట్‌పల్లి నల్ల చెరువు ఆరు నెలల్లో ఆహ్లాదంగా మారింది. చెరువు రూపురేఖలు మారిపోయాయి.ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా మారింది. అక్కడ నివాసం ఉన్న వాళ్లే అచ్చెరవొందేలా కూకట్‌పల్లి నల్ల చెరువు తయారయ్యింది. బోటు షికారుకు చిరునామా అయ్యింది. చెరువు అభివృద్ధి పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారాంతాల్లో ఇది పెద్ద పిక్నిక్ స్పాట్‌లా మారింది. ఉదయం సాయంత్రం వందలాది మంది ఇక్కడకు చేరుకుని



సేదదీరుతున్నారు. పిల్లలు ఆడుకుంటున్నారు.

*** 16 ఎకరాల నుంచి 30 ఎకరాల వరకూ..**

కూకట్‌పల్లి నల్ల చెరువు ఆక్రమణలతో 16 ఎకరాలుగా మిగిలిపోయింది. రెవెన్యూ, గ్రామ రికార్డులు, చెరువుకు సంబంధించిన సమాచారంతో 30 ఎకరాలకు ఈ చెరువును హైడ్రా విస్తరించింది. చెరువలోకి జరిగి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన 16 వ్యాపార షెడ్డులను హైడ్రా తొలగించింది.చెరువులో పోసిన నిర్మాణ వ్యర్థాలతో పాటు దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించడంతో 4 మీటర్ల లోతు పెరిగింది. అప్పుడు కాని దుర్గంధం దూరమవ్వలేదు. కేవలం 6నెలల్లో 30 ఎకరాల మేర చెరువు తయారయ్యిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.మురుగు నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చెరువు చెంతనే బతుకమ్మ ఆటలకు ప్రత్యేకంగా వేదికను సిద్ధం చేస్తున్నారు. బతుకమ్మలను గంగలో కలపడానికి ప్రత్యేకంగా చిన్న కుంటను అందుబాటులోకి తెస్తున్నారు.

*** ఇలా అభివృద్ధి చేస్తారని తాము ఊహించలేదు: కిరణ్**

కూకట్‌పల్లి నల్ల చెరవును ఇలా అభివృద్ధి చేస్తారని తాము ఊహించలేదు. కబ్జాల చెర నుంచి బయటపడింది. మురుగును వదిలించుకుంది. పేరుకుపోయిన చెత్తను తొలగించుకుంది.ఎన్ని ప్రయాశలో..ఎన్ని ఎదురు దెబ్బలో.. మరెన్ని విమర్శలో.. వీటన్నిటినీ తట్టుకుని పని చేసిన హైడ్రా సిబ్బందికి అభినందనలు. హైడ్రా పని తనానికి నిదర్శనంగా నిలిచింది.


*** అహ్లాదంగా మారింది: పెద్ద ఓబులేసు**

దోమలతో దుర్గంధంగా ఉండే ఈ ప్రాంతం ఆహ్లాదంగా మారింది. ఇంట్లోంచి బయట అడుగు పెడితే నేరుగా ఇక్కడికి వచ్చేస్తున్నాం. చెరువు ఆక్రమణలు తొలగించిన నాటి నుంచి పూర్తి స్థాయిలో అభివృద్ధిని కళ్లారా చూశాం. హైడ్రా కమిషనర్ ఇక్కడికి అనేక సార్లు వచ్చారు.చెరువు అభివృద్ధిని దగ్గరగా పరిశీలించారు. హైడ్రా ఈ కార్యక్రమాన్ని ఓయజ్ఞంలా చేసింది. చెరువును చూస్తే చూడ ముచ్చటగా అనిపిస్తోంది.

*** భావితరాలకు నల్ల చెరువు బహుమతి: రామచంద్ర రావు.**

భావితరాలకు నల్ల చెరువు ఒక బహుమతి. చెరువును చాలా బాగా తీర్చిదిద్దారు.చెరువులో 4 మీటర్ల లోతు పూడికను తీసి ఎక్కడా దుర్గంధం ఆనవాళ్లు లేకుండా చేశారు. చెరువు చుట్టూ పిల్లలు ఆడుకునేందుకు మంచి ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలి.ఈ ప్రాంతానికి ఇది పిక్నిక్ స్పాట్‌లా తీర్చిదిద్దాలని హైడ్రాను కోరుతున్నాం.


## సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో
# గుర్తుతెలియని వ్యక్తి మృతి



ఎల్బీనగర్,నవంబర్ 03 (భారత శక్తి): సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మరణంపై దర్యాప్తు జరుగుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 29న మధ్యాహ్నం 2 గంటలకు గాంధీ ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు, అధికారి నగర్ నివాసి మామిడాల వెంకటేష్ అనే వ్యక్తి, 3540 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించాడు. అక్టోబర్ 8, 2025 సాయంత్రం 4 గంటలకు ఆసుపత్రిలో చేరిన ఆ వ్యక్తి, అక్టోబర్ 11 మధ్యాహ్నం 4 గంటలకు తీవ్ర రక్తహీనత, ద్వితీయ ఏడీహెచ్‌ఎఫ్‌తో కూడిన పాన్‌సైటోపీనియా కారణంగా మరణించాడు. అవేర్ గ్లోబల్ హాస్పిటల్ ఎదురుగా ఈ వ్యక్తి అపస్మారక స్థితిలో కుప్పకూలిపోయినట్టు తెలిసింది. నవంబర్ 1న ఫిర్యాదుదారుడు ధృవీకరించగా, మృతుడు ఇచ్చిన చిరునామా వాస్తవ వివరాలతో సరిపోలలేదు. మృతుడు 3540 ఏళ్ల వయస్సు, అందమైన రంగు, 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు ఉన్నవాడిగా తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం ఇవ్వదలచినవారు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మణ్‌ను (8712662340) సంప్రదించగలరు. పోలీసులు మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

జూబ్లీహిల్స్, నవంబర్ 03 (భారత శక్తి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో మంత్రి అజరుద్దీన్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్ నగర్ ఫేస్ 1 నుండి ఫేస్ 2వరకు నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రచారంలో రాష్ట్ర మంత్రివర్యులు అజరుద్దీన్ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తదితరులు. సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ తో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ



నుంచి పోటీ చేస్తున్న యువ, ప్రజా సంకల్పంతో నిండిన అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించడం ఎంతో కీలకమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, పెద్దబావి బాబు, కృష్ణ రెడ్డి, గిరి ముదిరాజ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని అవార్డులు అందుకోవాలి

: రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్

* కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్న సీఐ చంద్రబాబు

రాచకొండ, నవంబర్ 03 (భారత శక్తి): కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు నగరిని రాచకొండ సిపి జీ.సుధీర్ బాబు ఐపీఎస్, కమీషనర్ సిపి ఆఫీస్ నేరేడ్మెట్ లో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరిన్ని అవార్డు అందుకుని రాచకొండ కమిషనరేట్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్నారు. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. 1.స్పెషల్ ఆపరేషన్స్, 2.ఇన్వెస్టిగేషన్, 3.ఇంటలిజెన్స్, 4.ఫోరెన్సిక్ సైన్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (తేదీ: 31.10.2025) సందర్భంగా ఈ 'కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్' అవార్డ్స్ ప్రకటించారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు 1.స్పెషల్ ఆపరేషన్ మెడల్, 2.యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్




ఇన్ ఇన్వెస్టిగేషన్, 3.అసాధారణ ఆసూచన కుశలత పథక్, 4.యూనియన్ మినిస్టర్ అవార్డ్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా, ఫిబ్రవరి 2024 లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయించినారు. ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్ధతతో డ్యూటి చేసిన ఐజీ స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్ స్థాయి అధికారి వరకు మొత్తం 1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినది. ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం, భద్రతా దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన 'ఆపరేషన్ మహాదేవ్' లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ ఐజీ వి.కె. బిర్డీ, శ్రీనగర్ సీనియర్ ఎస్పి జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు. మన తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు ఇన్స్పెక్టర్లు: 1.చంద్రబాబు నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ, ఉపేందర్ రావు జాల, ఇన్స్పెక్టర్, సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్, వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్నికైనారు. అదేవిధంగా స్పెషల్ ఆపరేషన్ విభాగంలో సిఐ సెల్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు 1.ఏ.లక్ష్మణ్ రావు, 2.జి.జాకబ్ లు ఈ అవార్డుకు ఎన్నికైనారు.

# వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట

అమరావతి, నవంబర్ 03 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్‌లో ఉన్నప్పటికీ, రాష్ట్రాభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన అక్కడ పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు లండన్‌లో పలు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వారికి క్షుణ్ణంగా వివరించారు.

*** విశాఖ సదస్సుకు ఆహ్వానం.. ఏపీ విధానాలపై ప్రశంసలు**

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'కు హాజరు కావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలను, పెట్టుబడిదారులకు అందిస్తున్న సహకారాన్ని ఆయన తెలియజేశారు. "గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ డూయింగ్ బిజినెస్' అనే నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను అత్యంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నామని" చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భవిష్యత్తును శాసించే గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి కీలక రంగాలపై దృష్టి సారించాలని ఆయన పారిశ్రామికవేత్తలను కోరారు.

*** ఆక్టోపస్ ఎనర్జీతో ఇంధన రంగంపై చర్చలు**

ఈ సమావేశాల పరంపరలో భాగంగా, లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా పేరుగాంచిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్ గెరాల్డ్ తో సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు. అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్, ఆధునిక టెక్నాలజీతో కూడిన విద్యుత్ సరఫరా, నియంత్రణ వంటి రంగాల్లో పనిచేసేందుకు ముందుకు రావాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పాలసీలను వివరిస్తూ, విశాఖ సదస్సుకు పక్కా ప్రతిపాదనలతో రావాలని కోరారు.

## చేవెళ్ల ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి.. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన

ఢిల్లీ, నవంబర్ 03 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ప్రమాద వార్త తెలియగానే స్థానిక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

## కేసీఆర్ తనయుడు, కవిత మధ్య పోరు.. వారసత్వ రాజకీయాలపై శశిథరూర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి): వారసత్వ రాజకీయాల్లో ప్రతిభకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. వారసత్వ రాజకీయాలు భారత ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కేసీఆర్ తనయుడు కేటీఆర్, కుమార్తె కవితల మధ్య వారసత్వ పోరు కొనసాగుతోందని ఒక వార్తా సంస్థ కథనంలో ఆయన పేర్కొన్నారు. సామర్థ్యం, నిబద్ధత, క్షేత్రస్థాయిలో పనితీరు వంటి అంశాల ఆధారంగా కాకుండా వారసత్వం ద్వారా రాజకీయ అధికారాన్ని నిర్ణయిస్తే పరిపాలనా నాణ్యత దెబ్బతింటుందని ఆయన అన్నారు. అన్ని పార్టీలలోనూ కుటుంబ రాజకీయాలు సహజంగా కనిపిస్తుంటాయని శశిథరూర్ పేర్కొన్నారు. నెహ్రూ గాంధీ వంశ ప్రభావం స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉండటం వల్ల దశాబ్దాలుగా ఒకే కుటుంబం రాజకీయాలను శాసిస్తోందని అన్నారు. రాజకీయ నాయకత్వం అనేది పుట్టుకతో వచ్చే హక్కు అనే భావనను ఇది స్థిరపరిచిందని ఆయన అన్నారు. ప్రతి పార్టీ, ప్రాంతం, స్థాయిలోనూ ఇది చొచ్చుకుపోయిందని అన్నారు. బిజూ పట్నాయక్‌నవీన్ పట్నాయక్, బాల్ థాక్రేఆదిత్య థాక్రే, ములాయం సింగ్ యాదవ్ అఖిలేశ్ యాదవ్, ఫరూఖ్ అబ్దుల్లాఒమర్ అబ్దుల్లా, కరుణానిధిఎం.కె. స్టాలిన్ఉదయనిధి వంటి ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగానే ఆయన కేసీఆర్ వారసుల అంశాన్ని ప్రస్తావించారు. కుటుంబం అనేది ఒక బ్రాండ్‌గా ఉపయోగపడటం ఈ తరహా రాజకీయాలకు ఒక కారణం కావొచ్చని ఆయన అన్నారు. ఇంట్లో ఒకరికి గుర్తింపు లభిస్తే తదుపరి తరం అభ్యర్థులకు ఓటర్లను ఆకట్టుకోవడానికి, విశ్వాసాన్ని పెంచుకోవడానికి అంతగా కష్టపడాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ప్రతిభను ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.

## బుధవారం ప్రధాని మోదీని కలవనున్న టీమిండియా అమ్మాయిలు!

ఢిల్లీ, నవంబర్ 03 (భారత శక్తి): మహిళల వన్డే ప్రపంచకప్‌లో చారిత్రక విజయం సాధించి, తొలిసారి కప్పును ముద్దాడిన భారత జట్టు సభ్యులు ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారు. ఐసీసీ మెగా టోర్నీ విజేతలుగా నిలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన బుధవారం ఢిల్లీలో ప్రధానితో సమావేశం కానున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని బీసీసీఐ జట్టుకు రూ. 51 కోట్ల భారీ నగదు బహుమతిని ప్రకటించింది. ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షఫాలీ వర్మ (87) అద్భుత ఇన్నింగ్స్, 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' దీప్తి శర్మ (58) మెరుపులతో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) శతకంతో పోరాడినా, భారత బౌలర్ల ధాటికి తలవంచక తప్పలేదు. ముఖ్యంగా దీప్తి శర్మ 5 వికెట్లతో సత్తా చాటడంతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. దీప్తి ఆఖరి వికెట్ తీయగానే దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. భారత సీనియర్ మహిళల జట్టుకు ఇదే తొలి ఐసీసీ ట్రోఫీ కావడంతో ఈ విజయం మరింత ప్రత్యేకంగా నిలిచింది. ప్రస్తుతం నవీ ముంబైలో ఉన్న క్రీడాకారిణులు, సహాయక సిబ్బంది మంగళవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు

హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కకు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మిస్తే, కేసీఆర్ మాత్రం ఏమీ నిర్మించలేకపోయారని మండిపడ్డారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి, కేంద్రంపై విమర్శలు.. కాల్పుల విరమణ పొడిగించిన మావోలు

హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి):తెలంగాణలో కాల్పుల విరమణను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో సోమవారం ఓ అధికారిక లేఖ విడుదలైంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో స్పష్టం చేశారు. గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రాష్ట్రంలో శాంతియుత వాతావరణం కోసం వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు ఉద్యమించాయని, వారి ఆకాంక్షలకు అనుగుణంగానే తాము గత మే నెలలో ఆరు నెలల పాటు కాల్పుల విరమణ ప్రకటించామని జగన్ గుర్తుచేశారు. ఆ గడువు ముగిసిన నేపథ్యంలో, ప్రజల అభీష్టం మేరకు మరో ఆరు నెలల పాటు ఈ విరమణను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో తమ వైపు నుంచి సంపూర్ణంగా శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉన్నామని, భవిష్యత్తులోనూ ఇదే పంథాను అనుసరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో వ్యవహరించిన విధంగానే సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో నెలకొన్న శాంతి వాతావరణానికి భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వ దుందుడుకు చర్యలను అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు ఏకతాటిపైకి వచ్చి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఓవైపు మావోయిస్టులు తెలంగాణలో కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. మావోయిస్టులతో ఎలాంటి కాల్పుల విరమణ ఒప్పందం ఉండబోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ఓ బహిరంగ సభలో తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టుల తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## చేవెళ్ల ఘోర ప్రమాదం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం

హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ప్రకటించింది. ఈ వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బాధితుల కుటుంబ సభ్యులకు ఇప్పటికే సమాచారం అందించినట్లు చెప్పారు. మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అప్పగించేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని ఆయన వివరించారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- **కాలేజ్ యాజమాన్యం అధ్యాపకులకు వేతన సంఘ జీతాలు చెల్లించాలి..**
- **ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో అమలు చేయాలి**
- **డిమాండ్ చేసిన : టిఎస్టిసిఈఏ..**



హైదరాబాద్,నవంబర్ 03 :ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని శనివారం సాయంత్రం 7 గంటలకి ఆన్లైన్ గూగుల్ మీట్ లో టిఎస్టిసిఈఏ మీటింగ్ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు జీతాలు లేక మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి సంవత్సరం విడుదల చేయాలని ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రస్తుతం 8500 కోట్ల రూపాయల ఫీజుల బాకీ ఉన్నది. అధ్యాపకుల జీతాలు తెలంగాణ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982 చాప్టర్ 14, సెక్షన్ 84 ప్రకారంగా ప్రతి నెల ఒక తేదీన ఉద్యోగులకి జీతాలు చెల్లించాలని ఉన్నది. కాని కళాశాలలు ఏ మాత్రం చెల్లించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యా హక్కు చట్టం ప్రకారంగా నెలవారీగా అట్టి బోర్డు ద్వారా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 7వ వేతనం పేరుతో అధ్యాపకుల జీతాలు అధ్యాపకుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి తిరిగి తీసుకోవడం బంద్ చేయాలి. కొన్ని కాలేజీలు కొంత శాతం జీతాలు చెల్లించడం జరుగుతుంది. మరి కొన్ని కాలేజీలు జీతాలు రిటర్న్ ఇచ్చినందుకు కొంత అమౌంట్ ఇస్తున్నారు.. జీతాలు అడిగితే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982, చాప్టర్ 14, సెక్షన్ 79 ప్రకారంగా ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో 1:2;6 అమలు చేయాలి.. అధ్యాపకులకు గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీ ఉండాలని ఉన్న కాలేజీలు అమలు చేయడం లేదు,దీనితో అధ్యాపకులకు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులవుతారు. ఎవరు న్యాయం చేస్తారో చెప్పాలి. కావున ప్రతి ఒక్కరికీ గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీ అమలు చేయాలని కోరుతున్నాం. పబ్లిక్ సెలవు దినాలలో కూడా కాలేజ్ ల నిర్వహణ చేపట్టి అధ్యాపకులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారంగా రెండవ శనివారం, నాలుగో శనివారం సెలవు దినాలు ఉన్న పాటించడం లేదు. పబ్లిక్ సెలవు దినాలను సెలవు దినాలుగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో అయినేని సంతోష్ కుమార్, డి శ్రీనివాస్, బి.అనంత రామ్, కె.రాజు, సందీప్,సంజయ్ , ఉపేందర్ , అనూప్ , శ్రీను , దేవ్ సింగ్ మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు..

## పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి....!



ఎల్బీనగర్, నవంబర్ 03 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పార్క్ అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బోర్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మాట్లాడుతూ,కాలనీలోని ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పార్క్ అభివృద్ధి అత్యంత అవసరమని, పచ్చదనం పెంపుదలతో పాటు పిల్లలు ఆడుకునే సదుపాయాలు, పెద్దవారికి విశ్రాంతి స్థలాలు, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, లైటింగ్ వంటి సౌకర్యాలతో ఈ పార్క్ ను ఆధునికంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా కాలనీలో తాగునీటి సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్ సమస్యలను వంటి ప్రజల అభ్యర్థనలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.హయత్ నగర్ డివిజన్ ను ఆదర్శంగా మలచే దిశగా కృషి కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ,సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతగోని యాదగిరి గౌడ్, జనరల్ సెక్రెటరీ: యాదగిరి రెడ్డి, సభ్యులు యాదగిరి చారి, దశరథ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, దశమంతరావు, అమృతా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..


# కాటువేస్తున్న కృత్రిమ మేథ..!

**రోజులు మారుతున్నాయి.. మనిషి అవసరాలు పెరుగుతున్నాయి.. కాలం వేగంగా పరిగెడుతోంది.. కాలంతోబాటు సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది.. మంచిదే కానీ అదే సాంకేతికత కొన్ని ప్రమాదాలకు దారితీస్తోంది.. టెక్నాలజీని సక్రమంగా వినియోగించుకుంటే పర్వాలేదు.. కానీ దేశద్రోహులు ఈ టెక్నాలజీని అడ్డదారుల్లో వినియోగిస్తున్నారు.. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి.. ఒక ప్రమాదకర సాంకేతికతను నిరోధించడానికి మరొక సాంకేతికత అవసరం అవుతోంది.. దీంతో క్రౌడ్ బెస్ట్ లాగా సాంకేతిక వినాశనాలు పెరిగిపోయే ప్రమాదం ఉంది.. ఇప్పుడు ఏనోట విన్నా ఏ.ఐ. టెక్నాలజీ అన్న మాటే వినిపిస్తోంది.. ఈ ప్రక్రియతో ఎంత పెద్ద పని అయినా నిమిషాల్లో జరిగిపోతుంది.. వందమంది చేయాల్సిన పనిని ఒక్క యాప్ చేసేస్తోంది.. దీంతో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోతోంది.. దాంతో ఉపాధిలేక చాలామంది అడ్డదారులు తొక్కుతున్నారు.. వారిలో నేర ప్రవృత్తి పెరిగిపోతోంది.. సమాజానికి తీరని నష్టం జరుగుతోంది.. అంతేకాకుండా ఎప్పుడైనా ఈ టెక్నాలజీ మొరాయిస్తే పెను ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.. మనిషి తాటాకుల మీద రాయడం దగ్గర నుంచి పేపర్లు, సిరా, పెన్ను కనిపెట్టి రాయడం మొదలు పెట్టాడు.. ఇంతవరకు పర్వాలేదు.. ఆ తరువాత కంప్యూటర్లు వచ్చాయి.. స్క్రీన్ మీద కీ బోర్డుతో టైపు చేయడం మొదలు పెట్టాడు.. ఇది కూడా కొంతవరకు పరవాలేదు.. కానీ టెక్నాలజీ పెరిగే కొద్దీ అసలు రాయడం, ఆలోచించడం మరచిపోతున్నారు.. సిస్టమ్ లో ఏది కనిపిస్తే దానిని పదిమందికి పంచుతున్నారు.. కానీ దీనివల్ల మానవ మేధస్సు కుంటుబడిపోతోంది.. కృత్రిమ మేదస్సు అనేది డామినేట్ చేస్తోంది.. ఇది అత్యంత ప్రమాదం.. ఎంత కావాలో అంత సాంకేతికతను వినియోగించడం మంచిది.. అతి సర్వత్రా వజ్రాయేత్ అన్న నానుడి వంద శాతం కరెక్ట్.. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని సూచిస్తున్నారు మేధావులు.. ఏ.ఐ. అనేది మనిషి శక్తికి మరింత చైతన్యం చేయడానికి మాత్రమే ఉండాలి.. అంతేగానీ మనిషిని నాశనం చేయడానికి మాత్రం కాదు..**




**ఏ.ఐ. టెక్నాలజీ అన్నది వరమా..? శాపమా..?**

- **మనం ఊహించని రీతిలో విస్తరిస్తోంది..**
- **ఏది కావాలన్నా క్షణాల్లో సమకూరుస్తోంది..**
- **పని భారం తగ్గుతోంది.. కానీ నిరుద్యోగం పెరుగుతోంది..**
- **ప్రైవేట్, కార్పొరేట్ ఉద్యోగుల్లో నానాటికీ పెరుగుతున్న ఆందోళన..**
- **కృత్రిమ మేథతో ప్రయోజనాలున్నాయి.. నష్టాలు ఉన్నాయి..**



- **ఈ టెక్నాలజీ దుర్మార్గుల చేతిలో పడి దుర్వినియోగం అవుతోంది..**
- **యువత ఈ టెక్నాలజీకి బానిసలైపోతున్నారు..**
- **స్వయం ప్రకాశితమైన తమ మేధస్సును కోల్పోతున్నారు..**
- **చిన్న విషయానికి ఆలోచించడం మానేస్తున్నారు..**
- **అన్ని విషయాల్లోనూ టెక్నాలజీని నమ్ముకోవడం ప్రమాదం..**
- **ఒక్కో సారి మన గమ్యాన్ని, స్థితి గతులను మార్చివేస్తోంది..**
- **పూర్తిగా సాంకేతికథమీద నడిచే ఈ ఏ.ఐ. మన అధీనంలో ఉండకపోవచ్చు..**
- **ఎంత కావాలో అంత వాడితే మంచిదని మేధావులు సూచిస్తున్నారు..**
- **ఏ.ఐ. లాంటి టెక్నాలజీతో కలిసి నడుచుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి..**
- **సాంకేతికత వినియోగంపై ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..**

**(స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి) :**

మన ప్రపంచం వేగంగా మారుతోంది--- ఆ మార్పుకు ప్రధాన కారణం "ఏ.ఐ." అంటే కృత్రిమ మేధస్సు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్.. ఇది మనం ఊహించని రీతిలో అన్ని రంగాల్లో విస్తరిస్తోంది. కానీ అందిరి మనసులో మెదులుతున్న ప్రశ్న ఏమిటంటే.. ఈ టెక్నాలజీ మనకు మేలు చేస్తుందా..? లేక ఉద్యోగాలను తినేసే రాక్షసమా..? వివరంగా చూద్దాం..

**మేలు చేసే ప్రక్రియలు :**

ఏ.ఐ. వల్ల పని వేగం పెరిగింది, ఖర్చు తగ్గింది, ఖచ్చితత్వం పెరిగింది. హాస్పిటల్ లలో రోగాలను ముందుగానే గుర్తించడం, బ్యాంకుల్లో మోసాలను గుర్తించడం, ఫార్మింగ్లో పంటల అంచనాలు వేయడం.. ఇవన్నీ ఏ.ఐ. సహాయంతో సాధ్యమవుతున్నాయి. చాట్బాట్స్, స్మార్ట్ఫోన్ల వాయిస్ అసిస్టెంట్స్, ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ సెక్యూరిటీ--- ఇవన్నీ ఏ.ఐ. ఆధారిత సాంకేతికత వల్లే మరింత సమర్థంగా మారాయి.

**మరో వైపు ప్రమాదాలు కూడా ఉన్నాయి :**

ఏ.ఐ. వల్ల ఉద్యోగాలు తగ్గిపోతున్నాయనే భయం పెరుగుతోంది. డేటా ఎంట్రీ, కాల్ సెంటర్, ఫ్యాక్టరీ పనులు, డ్రైవింగ్ వంటి రంగాల్లో ఆటోమేషన్ వల్ల మనుషుల అవసరం తగ్గుతోంది. అదే సమయంలో, డీప్ఫేక్ వీడియోలు, ఫేక్ న్యూస్, డేటా ప్రైవసీ ఉల్లంఘనలు వంటి సమస్యలు కూడా పెరిగాయి.

ప్రస్తుతం దేశంలోని 54 శాతం ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలు ఏఐను పైలట్ లేదా మధ్యంతర దశలో అమలు చేస్తున్నాయని నివేదిక తెలిపింది. ఇది సాంకేతికత ఆధారిత సమర్థవంతమైన పని వాతావరణం వైపు సాగుతున్న ప్రగతిని సూచిస్తోంది. అయితే, ప్రతి పది మంది ఉద్యోగులలో నలుగురు అంటే 40శాతం తమ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేయగలదని భావిస్తున్నారు. ఈ భయం కేవలం యువతకే పరిమితం కాలేదని, అనుభవంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఉద్యోగులలోనూ



కనిపిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏఐ వల్ల ఉద్యోగం పోతుందని భయపడుతున్న వారిలో 40 శాతం మంది తమ ప్రస్తుత కంపెనీని విడిచి వెళ్లాలని ఆలోచిస్తున్నట్లు తేలింది. ఇది హెచ్ఆర్ విభాగాలకు, కంపెనీల ఉన్నత యాజమాన్యాలకు ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది.

ఆసక్తికరంగా ఏఐను ఇంకా ఏమాత్రం అవలంబించని కంపెనీలలో పనిచేస్తున్న 57 శాతం మంది ఉద్యోగులు అభద్రతాభావంతో ఉన్నట్లు తెలుస్తోంది.. అదే సమయంలో ఏఐ వినియోగంలో ఆధునిక దశలో ఉన్న కంపెనీలలో కేవలం 8 శాతం మంది మాత్రమే అభద్రతతో ఉన్నట్లు తేలింది. సరైన ప్రణాళిక, నాయకత్వ మద్దతు, ఉద్యోగులతో పారదర్శక సంభాషణల ద్వారా ఏఐపై ఉన్న భయాలను తొలగించి, భవిష్యత్తుపై ఉత్సాహాన్ని నింపవచ్చు.. సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ కోసం వాస్తవ వినియోగాలను గుర్తించి, ఆ కార్యక్రమాలలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి. వారి నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ఈ మార్పును తట్టుకుని నిలబడగలరు అనే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు మేధావులు..

**అసలైన పరిష్కారం ఏంటి? :**

నష్టాలను భయపడకుండా, అవకాశాలను అందిపుచ్చుకోవడమే మార్గం. మనం కూడా ఏ.ఐ.తో కలిసి పనిచేయగలిగే నైపుణ్యాలు నేర్చుకోవాలి. డేటా సైన్స్, మిషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలు భవిష్యత్తులో పెద్ద అవకాశాలను ఇస్తాయి.

ప్రభుత్వం కూడా రీట్రైనింగ్ ప్రోగ్రామ్స్, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఏ.ఐ. మనిషి స్థానాన్ని తీసుకోవడానికి కాదు, మనిషిని మరింత శక్తివంతం చేయడానికి ఉపయోగపడాలి. ఏ.ఐ. ఒక సాంకేతిక విప్లవం. దాన్ని సరిగా వాడితే ప్రగతికి మార్గం, తప్పుగా వాడితే ప్రమాదానికి నాంది. అందుకే... మనం చేయాల్సిందేమిటంటే, భయపడకుండా నేర్చుకోవాలి, మార్పును అంగీకరించాలి, భవిష్యత్తుతో పాటు నడవాలి..

## గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు
# తొలుగుతున్న అడ్డంకులు



కందుకూరు: మహేశ్వరం, నవంబర్ 3 (భారతి శక్తి ప్రతినిధి) : భూ, స్థల నిర్వాసితులతో లక్ష్మారెడ్డి భేటీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి కె.ఎల్.ఆర్ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కె ఎల్ ఆర్) తెలిపారు. ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి వసతులతో తీర్చిదిద్దడం ప్రభుత్వం లక్ష్యమని, ఈ అభివృద్ధి ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని. కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో, 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న యజమానులతో లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు. వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. HMDA లేఅవుట్ లో స్థలాలు కొన్నవారికి పరిహారం పెంచాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అందరికీ లాభం చేకూరేలా ఉండాలి. భవిష్యత్ తరాలకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇక్కడే ఏర్పడతాయి. రోడ్డుకు భూములు కోల్పోతున్న వారికి పూర్తి న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను అన్నారు. రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, నిర్వాసితులకు ఎక్కువ పరిహారం ఇవ్వాలంటూ సూచించారు. ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఒకరిద్దరి ధనదాహానికి భూ కబ్జాలు...

- **ప్రజావసరాలకు వాటిని కాపాడాలంటూ విన్నపాలు**
- **హైడ్రా ప్రజావాణికి 61 ఫిర్యాదులు**

హైదరాబాద్, నవంబర్ 03 (భారత శక్తి): ఒకరిద్దరి ధన దాహానికి ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన పలువురు వాపోయారు.ఆర్థిక, అంగ బలంతో చేస్తున్న కబ్జాలను నియంత్రించి..ఆయా ప్రాంతాల్లో ఉన్న వేలాది మందికి ప్రయోజనం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా హైడ్రా చర్యలను అభినందించారు.అదే భరోసాతో తాము కూడా వచ్చామని పలువురు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ విలేజ్ లో ఏఎంఆర్ టౌన్షిప్ లో 2 పార్కులతో పాటు.. రెండు రహదారులను ఆక్రమించేశారంటూ టౌన్షిప్ నివాసితుల ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అలాగే సంగారెడ్డి జిల్లా రామచంద్రా పురం సాయినగర్ కాలనీలో నాలా పక్కన ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని శ్రీ సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అమీర్పేట మండలం సంజీవరెడ్డి నగర్ సర్వే నంబరు 102/1, 102/3 లో 1550 గజాల స్థలం పార్కుకోసం కేటాయించగా దానిని కబ్జా చేస్తున్నారంటూ అక్కడి నివాసితులు వాపోయారు. ఇలా నగరం నలుమూలల నుంచి సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 61 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా అదనపు కమిషనర్ ఎన్ అశోక్ కుమార్ పరిశీలించి.. వాటి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పెద్ద చెరువుకు ఉన్న అలుగు ఎత్తు పెంచడమే కాకుండా.. ఉన్న నాలుగు తూములను పూర్తిగా మూసేయడంతో ఏటా దాని



విస్తీర్ణం పెరిగిపోయి పై భాగంలో ఉన్నలే ఔట్లన్నీ మునిగిపోతున్నాయని ప్లాట్ యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. గతంలో 93 ఎకరాల మేర ఉన్న చెరువు ఇప్పుడు 400ల ఎకరాలకు పైగా విస్తరించి ఉందని పేర్కొన్నారు. ఈ చెరువు నుంచి నీళ్లు బయటకు పోకపోవడంతో కింద ఉన్న కుమ్మరికుంట, బందంకొమ్ము, శాంబునికుంట, ఇసుకబావి చెరువులకు నీరందక అవి కబ్జాలకు గురి అవుతున్నాయని ఫిర్యాదులో వివరించారు. దాదాపు 4 దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యను హైడ్రా వెంటనే పరిష్కరించాలని కోరారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడ సర్వే నంబరు 44, 45లో పాఠశాల భవనానికి కేటాయించిన 1967 గజాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురి అవుతోంది. వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ వేసి కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో శ్రీ వెంకట సాయి కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ లోని సర్వే నంబరు 75లో ప్రభుత్వ భూమి 1.23 ఎకరాల ఉంది. అందులో 1.10 ఎకరాలు ఇప్పటికీ ఖాళీగా ఉంది. ఆ స్థలాన్ని కాపాడడంతో పాటు.. పార్కు కోసం కేటాయిస్తే శ్రీరాంనగర్ నివాసితులకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని హైడ్రా ప్రజావాణిలో అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గతంలో 100 ఎకరాల భూమిలో వెయ్యికి పైగా ప్లాట్లతో శ్రీరాంనగర్ కాలనీ లే ఔట్ వేశారు. ఇందులో ఎక్కడా పార్కు కోసం గజం స్థలం కూడా వదల్లేదు..నాలా పక్కన ఉన్న 1.10 ఎకరాల భూమిని పార్కుకోసం కేటాయించాలని ఆ కాలనీ ప్రతినిధులు కోరారు.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గుట్టల బేగంపేటలోని మేడికుంట చెరువును కాపాడాలంటూ అక్కడి నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. 24.19 ఎకరాలున్న చెరువుకు ఒక వైపు 80 అడుగుల రహదారి ఉండగా.. లోపలి వైపు నుంచి ఆక్రమణలు గురౌతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ్మిడికుంట సున్నం చెరువు మధ్య ఈ చెరువు అనుసంధానంగా ఉండేదని.. ఇప్పుడీ చెరువు ఆక్రమణలకు గురైతే.. భూగర్భ జలాలకు ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే ఆక్రమణలు తొలగించి పూర్తి స్థాయిలో చెరువును అభివృద్ధి చేయాలని కోరారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.